18వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 19 సెప్టెంబర్ 2024 పేజీలు 11







## ఎంఎస్ఎంఈ పాలసీ-2024ను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి




కొండాపూర్,మేజర్ న్యూస్ : చిన్న మధ్యతరహా పరిశ్రమ పాలసీని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఎంఎస్ఎంఈ పాలసీ-2024ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. మాదాపూర్ శిల్పకళా వేదికలో ఎంఎస్ఎం పాలసీని ముఖ్యమంత్రి రేవంతడ్డి విడుదల చేశారు. ఈ పాలసీని సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్బాబు,పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ పాల్గొన్నారు.



## సఫిల్‌గూడ నూతన రైల్వే స్టేషన్ భవనం ప్రారంభం

### జాతికి అంకితం చేసిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

### మల్కాజిగిరిలో రైల్వే సమస్యలు త్వరగా పరిష్కరించాలి : ఎంపీ ఈటల రాజేందర్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మల్కాజిగిరిపార్లమెంట్ నియోజ కవర్గం పరిధిలోని వివిధ ప్రాంతా ల్లో నెలకొన్న రైల్వే క్రాసింగ్ గేట్ల వద్ద తలెత్తుతున్న సమస్యల శాశ్వత పరిష్కారా నికి తగిన చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. బుధ వారం సాయంత్రం సఫిల్గూ డలో నూతన రైల్వే స్టేషన్ భవ నాన్ని ఆయన, మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్, స్థానిక కార్పొరేటర్లు తో కలిసి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ. ..జంట నగరాల్లో అధిక సంఖ్య లో ప్రజ లకు సేవలందిస్తున్న

మిగతా 2లో

# గణేష్ నిమజ్జనం విజయవంతం



## కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట

హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) : నగర వ్యాప్తంగా గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగినట్లు జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి డి. శ్రీధర్ బాబు గణేష్ సన్నాహక సమావేశాలు నిర్వహించి, అదే విధంగా జిహెచ్ఎంసి లో మేయర్ అధ్యక్షత గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, అధికారులతో సన్నాహక, సమన్వయ సమావేశాలు నిర్వహించి గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.సిటీ పోలీస్, హెచ్ఎండిఎ, వాటర్ వర్క్స్, విద్యుత్, ట్రాఫిక్ పోలీస్ సమన్వయంతో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిమజ్జన పక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో డిప్యూటీ కమిషనర్ లు, యుబిడి, యుసిడి, పోలిస్, విద్యుత్ విభాగాల అధికారులు శోభాయాత్ర సం దర్భంగా ఎదురయ్యే సమస్యలను ముందుగా గుర్తించి రోడ్డు మరమ్మత్తులు, చెట్ల కొమ్మలు తొలగించడం, విద్యుత్ దీపాల ఏర్పాటు చేయడం

మిగతా 2లో

# జర్నలిస్ట్ కాలనీలో మరిన్ని మౌలిక సదుపాయాల కల్పనను కృషి చేస్తా

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జర్నలిస్ట్ కాలనీలో మరిన్ని మౌలిక సదుపాయాల కల్పనను కృ్వషి చేస్తానని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి జర్నలిస్ట్ కాలనీకి చెందిన జర్నలిస్టులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిసి కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఇప్పటికే జర్నలిస్టు కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, మంచినీటి సరఫరా వంటి వసతులను కల్పించామని, రాబోయే రోజుల్లో కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణము, పిల్లల పార్కు, చెర్ల ఎల్లమ్మ దేవాలయానికి రోడ్డు వంటి అభివృఎద్ధి పనులను చేపట్టి జర్నలిస్ట్ కాలనీని అన్ని విధాలుగా అభివృఎద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆస్కాని మారుతి సాగర్, జర్నలిస్టులు లాలయ్య, దేవేందర్, కృష్ణారావు, మారుతి కుమార్, గోవిందరావు, గణేష్, రమేష్, శ్రీనివాసరావు, జగదీష్ గుప్త, మల్లికార్జున్, జీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో సంజయ్‌గైక్వాడ్ దిష్టి బొమ్మ దహనం చేసిన యూత్ కాంగ్రెస్

- రాహుల్ గాంధీ వాఖ్యలను వక్రీకరించిన గైక్వాడ్‌ను శిక్షించాలి
- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కిడి శివ చరణ్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃలోక్ సభ ప్రతి పక్ష నాయకులు యం పి రాహుల్‌గాంధీ పై మహారాష్ట్ర షిండే గ్రూప్ శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా రాష్ట్రయూత్ కాంగ్రెస్ నాయకులు జక్కిడి శివచరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ రింగురోడ్డు చౌరస్తా రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద సంజయ్ గైక్వాడ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జక్కిడి శివచరణ్‌రెడ్డి మాట్లాడుతూ ఈ దేశంలో రిజర్వేషన్లు లేకుండా చేయాలని చూస్తున్న బిజెపి, వారి కూటమి పార్టీలు ఇప్పుడు కావాలని రాజీవ్‌గాంధీ అమెరికా పర్యటనలో చేసిన వాఖ్యలను బిజెపి తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకివచ్చాక 50 శాతం కన్నా రిజర్వేషన్‌లు ఎక్కువ ఇస్తానని చెప్పారని గుర్తు చేశారు. తను చేసిన వాఖ్యలను ఇతర పార్టీ వాళ్లు కావాలని తప్పుగా వక్రీకరించి చూపిస్తున్నారని తెలిపారు. బిజెపి మిత్ర పక్షమైన మహారాష్ట్ర శివసేన ఎమ్మెల్యే గైక్వాడ్ ని అడ్డం పెట్టుకొని కావాలని రాహుల్‌గాంధీ చేసిన వాఖ్యలను ప్రజలకు తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. రాహుల్ వాఖ్యలను వక్రీకరించిన గైక్వాడ్‌ను తక్షణమే శిక్షించాలని జక్కిడి శివచరణ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సామిడి చరణ్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుర్రం శ్యామ్‌చరణ్‌రెడ్డి, డిసిసి కార్యదర్శులు ఎర్రబెల్లి సతీష్‌రెడ్డి, కల్లెం నర్సింహ్మారెడ్డి, మహేందర్, పద్వీరాజ్, శ్యామల్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, బుంగరాజ్, ఇరిగి రమేష్, చర్ల రమేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# సఫిల్‌గూడ నూతన రైల్వే స్టేషన్ భవనం ప్రారంభం

**మొదటి పేజి తరువాయి :**ముఖ్య మైన స్టేషన్ లో సఫిల్గూడ రైల్వేస్టేషన్ ఒకటి అన్నారు. ఈ నూతన స్టేషన్ భవనం ప్రారంభంతో మల్కా జిగిరి పరిసర ప్రాంతాల్లోని రైల్వే ప్రయాణికులకు ఎంతో సౌకర్యం కలుగుతుందని తెలిపారు.సఫిల్ గూడలో నూతన స్టేషన్ భవనాన్ని ఏర్పాటు చేసినందుకు రైల్వే శాఖకు ఎంపీ ఈటల రాజేందర్ కృ్వఎతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో ఇప్పటికే చేపట్టిన వివిధ రైల్వే పనులను పూర్తి చేయాలని ఆయన దక్షిణ మధ్య రైల్వే అధికారులను కోరారు. నేను 25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న. ప్రతిపక్షంలో ఉన్న. నిధులు రావు అనే బాధ అప్పట్లో లేకుండే. ఇక్కడి ప్రభుత్వం లెక్క కేంద్ర ప్రభుత్వం ఆలోచించి ఉంటే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను రూ.750 కోట్లు పెట్టి ఎందుకు ఆధునీకరిస్తుంది...? గతంలో సున్నాలు వేశారు తప్ప ఇన్ని డబ్బులు ఎప్పుడు పెట్టలేదన్నారు. ఒకప్పుడు పందికొక్కులు, కంపువాసన ఉండేది. ఇప్పుడు విమానాశ్ర యాల లెక్క కళకళలాడుతున్నాయి. 990 కిలోమీటర్ల కొత్త రైల్వేలైన్లు 34 వేల కోట్ల రూపాయలతో నిర్మించారు.నేను మల్కాజిగిరి నియోజకవర్గంలో ఉన్న రైల్వే స్టేషన్లు, రైల్వే లైన్లు అన్నీ పరిశీలించాను.గుండ్లపోచంపల్లిలో బ్రిడ్జ్ పనులు చివరిలో ఆగిపోయి ఉన్నాయి. ఎందుకని అడిగితే.. రూ 70 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదు అని,ఈ పని ఆగిపోయా యని చెప్పారు. ఎవరి డబ్బు అయినా ప్రజలదే కేంద్ర డబ్బులతోనే చేయండి అని చెప్పి చేపిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు, సమన్వయం లేదని ఈ సమస్యలను కేంద్రమంత్రి దృ్వఎష్టికి తీసుకొని వెళితే, వందశాతం నిధులు కేంద్రమే ఇస్తుందని హామీ ఇచ్చారు. తుర్కపల్లి నగర్, వాజ్ పేయి నగర్ బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయండి.ఎంఎంటీఎస్ పెంపు, రైల్వే స్టేషన్ పెంపు, స్టేషన్ ఆదునీకరణ పనులు అన్నీ చేపించే భాద్యత మాది అన్నారు. నియోజక వర్గం పరిచయం కావాలని ఐదు నెలలుగా పక్షి లెక్క తిరుగుతున్న. అయినా సరిపోవట్లే. నేను ప్యూర్ పొలిటికల్ లీడర్.. తిరగడమే నా పని. నా తపన. పదవి ఎన్నిరోజులు ఉంది అనేది కాదు.ప్రజలకు ఏం చేశాం, ఎంత దగ్గర ఉన్నాం అనేది ముఖ్యం. ఫ్లెక్సీలమీద, శిలాఫలకాల మీద పేరు కోసం ఆరాటపడే వాళ్లం కాదు, కానీ, ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు, ఎంపీలకు తగిన గౌరవం ఇవ్వాలి.మల్కాజిగిరి చరిత్రలో మళ్ళీ ఇంత మెజారిటీ రాక పోవచ్చు. సోయి, కమిట్మెంట్ ఉన్నవాళ్లం. ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామి ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ, బుకింగ్ కౌంటర్ లో మొదటి టిక్కెట్ను కొనుగోలు చేసి సిబ్బందితో సరదాగా సంభాషించారు. అంతకు ముందు మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..సఫిల్గూడ వద్ద రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం నూతనంగా స్టేషన్ భవనం నిర్మించడం సంతోషకర విషయమని తెలిపారు.ఈ స్టేషన్ ప్రాంగణంలో ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించినందుకు దక్షిణ మధ్య రైల్వేకు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వి.శ్రవణ్ కుమార్, మేకల సునీత రాము యాదవ్, క్యానం రాజ్యలక్ష్మి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులువీకే మహేష్ ముదిరాజ్, మేకల మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జలమండలి అధికారి అశోక్ రెడ్డితో పీఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ సమావేశం

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకర్గంలో నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని బుధవారం హైదరాబాద్ జలమండలి కార్యాలయంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని పీఏసీ చైర్మన్ , శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించి,అభివృఎద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలనీ గాంధీ విజ్ఞప్తి చేశారు. త్వరితగతిన పైప్ లైన్ నిర్మాణ పనులను పూర్తిచేసే విధంగా అధికారులను ఆదేశించాలని అన్నారు..దీనికి సానుకులంగా స్పందించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ సీవరేజ్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని విడతల వారీగా నిధులను సమకూరుస్తానని హామీ ఇచ్చారు. దీనికి ఎమ్మెల్యే గాంధీ ఎండీ అశోక్ రెడ్డి ప్రత్యేక కృ్వఎతజ్ఞతలు తెలిపారు.



# గణేష్ నిమజ్జనం విజయవంతం

**మొదటి పేజీ తరువాయి :**జరిగిందని తెలిపారు. నిర్వాహక మండలి ప్రతినిధులు సూచనలు సలహాలతో ఆయా ఏర్పాట్లు చేసిన నేపథ్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనానికి ప్రజలు పూర్తి సహకారం అందించడంతో పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యిందని పేర్కొన్నారు. ముఖ్యంగా జిహెచ్ఎంసి ఉన్నత స్థాయి అధికారులు, సిబ్బంది, శానిటేషన్ కార్మికులు సమన్వయ కృషితో పాటు మీడియా సూచనలు ఇవ్వడం మూలంగా ఈ కార్యక్రమం విజయవంతం అయ్యిందని, నిమజ్జనం రోజున ముఖ్యమంత్రి , మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, బి సి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లతో కలిసి ఖైరతాబాద్ గణేష్ విగ్రహ నిమజ్జనం పరిశీలన కోసం వచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శానిటేషన్, క్రేన్ ఆపరేటర్లు, హెల్పర్ల సమస్యలు విన్న ముఖ్యమంత్రి వెంటనే వారి రెస్టు కోసం వసతి కల్పించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ను ఆదేశించడంతో వెంటనే కమిషనర్ జోనల్ కమిషనర్ లకు ఆదేశాలు జారీ చేసి వారి వారి పరిధిలో రెస్టు బస్సులు ఏర్పాటు చేసారు.

గణేష్ ఉత్సవాల కోసం జిహెచ్ఎంసి 73 వివిధ పాండ్స్, చెరువుల వద్ద భక్తుల కు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేందుకు షిఫ్ట్ సిస్టమ్ తో 24 గంటల పాటు పనిచేసే విధంగా శానిటేషన్ కార్మికులకులతో పాటుగా యు సి డీ, హెల్త్, ఇతర విభాగాల అధికారులు మొత్తం 15 వేల మంది సిబ్బంది పని చేసారని, గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తుల సేవలో జిహెచ్ఎంసి ఉందని అన్నారు.

నిమజ్జనం నేపథ్యంలో మంగళవారం బి సి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, డి జి పి డాక్టర్ జితేందర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి ఏరియల్ సర్వే చేసి ఎక్కడెక్కడ లోపాలు ఉన్నాయో గుర్తించి అక్కడిక్కడే సమస్యను పరిష్కరించి భక్తులకు ఇబ్బందులు లేకుండా చేసారు. జిహెచ్ఎంసి వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పాండ్స్, చెరువులలో నిమజ్జనం సందర్భంగా మొత్తం 465 స్టాటిక్, మొబైల్ క్రేన్ లు ఏర్పాటు చేసారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా భక్తులు సెలబ్రేట్ మూడ్ లో ఉన్న నేపథ్యంలో పేపర్ కటింగ్ వ్యర్థాలను రోడ్ల పై నిమజ్జనం ప్రదేశాలలో భక్తులు వెదజల్లడం వలన రోడ్డు అపరిశుభ్రంగా ఉండడం తో పాటుగా శానిటేషన్ కార్మికులు అనారోగ్య పాలు కాకుండా ఉండేందుకు ఆధునిక యంత్రాల ను కమిషనర్ ఫీల్డ్ లో పెట్టించి కట్టింగ్ పేపర్ వ్యర్థాలను యంత్రాల ద్వారా తొలగించారు. రెండో రోజు కూడా నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. నిమజ్జనం పూర్తయిన ప్రాంతంలో శానిటేషన్ పై దృష్టి సారించాలని జోనల్ కమిషనర్ లకు సూచించారు. ఇంకా నిమజ్జనం ప్రక్రియ రెండో రోజు కూడా కొన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చార్మినార్ జోన్ లో 19న మిలాదున్ నబి వేడుకలు నిర్వహించే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రధాన, అంతర్గత రోడ్లలో పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. చెత్తను, వ్యర్థాలను తొలగించి డంప్ యార్డు కు తరలించేందుకు అవసరమైన వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిహెచ్ఎంసి ఉన్నతాదికారులు, శానిటేషన్ కార్మికులు, సిబ్బంది అందరూ కష్టపడి పని చేసి గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కమిషనర్ ఆమ్రపాలి కాట అభినందించారు. ఇదే స్ఫూర్తి మున్ముందు చేపట్టబోయే పనులు విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు.

# శ్రీ కృష్ణనగర్‌లో వైభవంగా గణనాధుడి నవరాత్రి ఉత్సవాలు

## ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి రథయాత్రను ప్రారంభించిన కుట్ల నర్సింహ్మాయాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణనగర్ కాలనీలో గణనాధుడి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా 11 రోజులు విశేష పూజలందుకున్న గణనాధుడి రథయాత్ర మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్ స్వామివారి రథయాత్రను ప్రారంభించారు. అనంతరం స్వామి వారి లడ్డూను వేలం పాట ద్వారా అందజేశారు. లడ్డూను దక్కించుకున్న భక్తుడిని శాలువాతో సత్కరించి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

# బిజెపి నేత తన్వీందర్ సింగ్ దిష్టిబొమ్మను చెప్పుతో కొట్టిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



హియత్ నగర్ ,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పై బిజెపి నేత తన్వీందర్ సింగ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నారాయణగూడ చౌరస్తాలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను బుధవారం దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు , ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ మొదటగా తన్మేందర్ సింగ్ దిష్టిబొమ్మను చెప్పుతో కొట్టారు. అనంతరం ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేసి మాట్లాడారు.. బిజెపి నాయకులు వెంటనే రాహుల్ గాంధీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన తన్వీందర్ సింగ్ పై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టాలని కోరారు. దేశంలో సమస్యలతో ప్రజలు అల్లాడిపోతుంటే ,బిజెపి నాయకులు మాత్రం ప్రతిపక్ష నేతలపై అవాకులు చవాకులు పేరడం వారి దిగజారుడుతనానికి నిదర్శనం అని ఎద్దేవా చేశారు. భావి ప్రధానిగా రాహుల్ గాంధీకి నరేంద్ర మోడీ వైఫల్యంతో మార్గం సుగమమైన నేపథ్యంలో, తట్టుకోలేక వారు వక్రబుద్ధిని చూపిస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ పై రానున్న రోజుల్లో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే బిజెపి నేతలు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన ఎన్ఎస్యుఐ విద్యార్థి నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష్మి గణపతి ఆలయ అన్నదాన ట్రస్ట్‌కు లక్షా ముప్పై ఐదు వేల తొమ్మిది వందల తొంబై తొమ్మిది రూపాయల విరాళం

ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్, కానాజీ గూడా లో గల మరకత శ్రీ లక్ష్మి గణపతి ఆలయం అన్నదాన ట్రస్టు కు గీతా ప్రియ వెంకట్రావు లు 1,35,999/-లక్షా ముప్పై ఐదు వేల, తొమ్మిది వందల తొంబై తొమ్మిది రూపాయలు విరాళాంగా చెక్కు రూపంలో బుధవారం ఆలయ వ్యవస్థపాకులు డాక్టర్ మొతకూరు సత్యనారాయణ శాస్త్రికి అందజేశారు.ఐ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మరకత శ్రీ లక్ష్మి గణపతి దేవాలయం కానాజీ గూడ లో శుభ బుధవారం స్వామివారికి సుప్రభాత సేవ, 32 ఔషధీకృత ద్రవ్యాధులతో విశేష అభిషేకం , లక్ష్మీ గణపతి మహాలక్ష్మి , మూల మంత్ర హవనం, మృత్యుంజయ చండీ హెూమాలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి విఘ్నాలు లేకుండా ఘనంగా నిర్వహించి నందుకు భక్తుల సహాయం ఎంతో సంతృప్తి ఇచ్చినది అని పాత్రికేయ మిత్రులకు కూడా కృతజ్ఞతలు తెలియపరిచారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, జంట నగరాలలో నిత్య అన్న ప్రసాద వితరణ చేస్తున్న ఏకైక ఆలయం శ్రీ మరకత శ్రీ లక్ష్మి గణపతి దేవాలయం, కానాజీ గూడ మిలటరీ డైరీ ఫార్మ్ రోడ్ అని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీలు ఆరంజ్యోతి, భక్తులు పాల్గొన్నారు.



# గ్రామ బొడ్రాయిని తొలగించిన వ్యక్తులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి : మాతంగి హనుమయ్య



హైదరాబాద్/మేజర్ న్యూస్ :అగ్రామం లోని న్నివర్గాలు పూజించే బొడ్రాయి ని తొలగించిన కాంట్రాక్టర్, మాజీ సర్పంచ్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని అనాధలు వృద్ధుల సేవా సంఘం అధ్యక్షులు. మాతంగి హనుమయ్య డిమాండ్ చేశారు. నగరం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ ముసుగులో మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, కాంట్రాక్టర్, పృద్వీదర్ రావు, మరి కొంత మంది కుట్ర పూరతంగా గ్రామ అధిష్టాన దేవతల బొడ్రాయి ని తొలగించా రని ఆయన వెల్లడించారు. కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి మండల్, లక్ష్మిపురం గ్రామం లో జరిగిన రాజకీయ కోణం లో గ్రామానికి కీడు చెశారని మాతంగి ఆరోపించారు. గ్రామ బొడ్రాయి తొలగింపు విషయం లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, బట్టి విక్రమార్క , డిజిపి కి పిర్యాదు చేసినా వారెవ్వరు చర్యలు తీసుకున్న దాఖలు లేవని ని టూర్చారు. బొడ్రాయి తొలగింపు సాధారణ విషయం కాదని, దీనిపై రాష్ట్ర, జిల్లా యంత్రాంగం స్పందించక పోతే తాము చూస్తూ ఊరుకోమని ఆందోళన కార్యక్రమం చేపట్టక తప్పదని మాతంగి హెచ్చరించారు

# రికార్డ్ స్థాయిలో ఐకానిక్ ఫార్మ్స్ శ్రీ దివ్య గణేష్ లడ్డూ వేలం పాట



సోమాజిగూడ/మేజర్ న్యూస్: వినాయక చవితి నవరాత్రులలో భాగంగా ఐకానిక్ ఫార్మ్స్ అమీర్ పేట్ ఆఫీస్ లో శ్రీ దివ్య గణేష్ లడ్డూ వేలం పాట కార్యక్రమంలో, ఐకానిక్ ఫార్మ్స్ మేనేజింగ్ డైరెక్టర్స్ శ్రీనివాస్ గౌడ్, సుధీర్ కుమార్,మార్కెటింగ్ టీం, కస్టమర్స్, పాల్గొన్నారు, వేలం పాటను శ్రీమతి సంజనా గైక్వాడ్ స్వామివారి లడ్డూని ? 6,11,100/- సొంతం చేసుకున్నారు. ఐకానిక్ ఫార్మ్స్ మేనేజింగ్ డైరెక్టర్స్ శ్రీనివాస్ గౌడ్, సుధీర్ కుమార్,మార్కెటింగ్ టీం, కస్టమర్స్, ఈ సందర్భంగా ఆమెకు అభినందనలు తెలిపారు, శ్రీమతి సంజనా గైక్వాడ్ మాట్లాడుతూ, స్వామి వారి లడ్డూను స్వంతం చేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం నిమర్జన కార్యక్రమంలో సంస్థకు చెందిన ఆలేరు ఐకానిక్ ఫార్మ్స్‌లో మేనేజింగ్ డైరెక్టర్స్ శ్రీనివాస్ గౌడ్ , సుధీర్ కుమార్, లడ్డూ వేలంపాట విజేత శ్రీమతి సంజనా గైక్వాడ్ మరియు మార్కెటింగ్ టీం కస్టమర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఐకానిక్ ఫార్మ్స్ మేనేజిమెంట్ ధన్యవాదాలు తెలిపారు.

# గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మను కలిసిన కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్



హైదరాబాద్,మేజర్ న్యూస్ :తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో కజకి స్తాన్ గౌరవ కాన్సుల్‌గా ఉన్న డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ ను హైదరాబాద్‌లోని రాజ్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశం అలీ ఖాన్ ఇటీవల కజకిస్తాన్ రాజధాని అస్తానా అధికారిక పర్యటన అనంతరం జరిగింది. అస్తానాలో జరిగిన చర్చలను గవర్నర్‌కు వివరించారు. ముఖ్యంగా అస్తానా అంతర్జాతీయ విమానాశ్రయ మేనేజ్‌మెంట్ బోర్డు ఛైర్మన్ యూసఫ్ అల్‌జావ్దేర్, కజకిస్తాన్ రిపబ్లిక్ రవాణా విభాగ ఉప మంత్రి హిజ్ ఎక్స్‌లెన్సీ తల్గత్ లాస్తాయెవ్‌లతో చర్చలు జరిపారు. హైదరాబాద్ – అస్తానా మధ్య విమాన సర్వీసులు ప్రారంభించే అవకాశాలపై ఈ చర్చలు జరిగాయి. కజకిస్తాన్ అధికారులు ఈ విమాన సర్వీసులు ప్రారంభించడానికి ఆసక్తిగా ఉన్నారు. ఈ ఏడాది చివరలో హైదరాబాద్‌కు రానున్నట్లు తెలిపారు. జీఎంఆర్ విమానాశ్రయ అధికారులు, భారతీయ ఎయిర్‌లైన్ ఆపరేటర్లతో భేటీ చేసేందుకు ఈ పర్యటన ఉద్దేశించబడింది.కజకిస్తాన్ టూరిజం నేషనల్ కంపెనీ జేఎస్సీ మేనేజ్‌మెంట్ బోర్డు ఛైర్మన్ కైరాత్ సద్వకసోవ్‌తో జరిగిన సమావేశాన్ని కూడా వివరించారు. భారతదేశం, కజకిస్తాన్ మధ్య టూరిజాన్ని ప్రోత్సహించడానికి గల అవకాశాలను చర్చించారు. హైదరాబాద్‌లో కజకిస్తాన్ కాన్సులేట్ భాగస్వామ్యంతో పర్యాటక ప్రమోషన్ ప్రోగ్రామ్ నిర్వహించనున్నారు. తద్వారా రెండు దేశాల మధ్య పర్యాటక సంబంధాలను బలోపేతం చేయడానికి సద్వాకాసోవ్ 2024 నవంబర్, డిసెంబర్ నెలలో హైదరాబాద్ సందర్శించనున్నారు. దీనివల్ల రెండు దేశాల మధ్య పర్యాటక సంబంధాలు మరింత బలపడతాయని భావిస్తున్నారు. కజకిస్తాన్ రిపబ్లిక్ వాణిజ్య, ఇంటిగ్రేషన్ ఉప మంత్రి హిజ్ ఎక్స్‌లెన్సీ కైరాత్ టోరెబాయెవ్‌తో తన సమావేశాన్ని వివరించారు. ఈ చర్చలలో భారత్, కజకిస్తాన్ మధ్య ఎగుమతి, దిగుమతి కార్యకలాపాలలో ప్రధానంగా ఔషధాలు, సమాచార సాంకేతికత రంగాల అభివృద్ధి అవకాశాలపై దృష్టి పెట్టారు. ఈ సమావేశం రవాణా, పర్యాటకం, వాణిజ్యంతో సహా పలు రంగాల్లో పెరుగుతున్న సహకారం, మెరుగైన ద్వైపాక్షిక సంబంధాలకు ఉన్న అవకాశాలను తెలియజేసింది.

# నిమ్స్ వైద్యులకు ఐసీఎంఆర్ గుర్తింపు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: కోవిడ్19' కష్టకాలంలో మూడేళ్ల పాటు శ్రమించి సేవలందించిన నిమ్స్ వైద్యులు ప్రత్యేక గుర్తింపు దక్కింది. నిమ్స్ వైద్యుల సేవల్ని ఐసీఎంఆర్ గుర్తించి ప్రశంసా పత్రాలతో పనితీరును కొనియాడింది. ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో జనరల్ మెడిసిన్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ నవల్ చంద్ర, ప్రొఫెసర్ వైఎస్ఎన్ రాజు, ప్రొఫెసర్ సుబ్బలక్ష్మి, జుమనా హుస్సేన్, మైక్రో బయాలజీ విభాగానికి చెందిన ప్రో. ఉమాబాల, ప్రో. తేజా, పద్మజా, ఎమ్ వి ఎల్ఎన్ రామ్మోహన్ లు ఉన్నారు.కొవిడ్ సేవలను వేగంగా అందించేందుకు ఐసీఏంఆర్ సహకారంతో గాంధీ, ఎం.జి.ఎం ఈ.ఎస్.ఐ, ఆసుపత్రులను సమన్వయం చేసుకుంటూ కొవిడ్ రోగులకు అందించిన సేవలు, వసతులు, సౌకర్యాలపై ఎప్పటికప్పుడు నివేదికలను అందించింది. ఉద్యోగులకు డైరెక్టర్ట్ అభినందనలు ప్రశంసా పత్రాలు అందుకున్న వైద్యులను నిమ్స్ సంచాలకులు నగరి బీరప్ప గారు, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతివీర్ గారు, సీనియర్ వైద్యులు ప్రత్యేకంగా వారిని అభినందించారు.

# ఆల్వాల్‌లో ఎప్పటికప్పుడు బతకమ్మ పాండులో వ్యర్థాలను తొలగించిన పారిశుద్ధ్య సిబ్బంది



ఆల్వాల్, మేజర్ న్యూస్ : వినాయక చతుర్థి మొదలు నిర్వహించిన గణపతి నవరాతరోత్సవాల్లో భాగంగా వినాయకుడు నిత్యపూజలు అందుకొని 3 వ రోజునుండి నిమజ్జనానికి తరలివెళ్లడం ప్రారంభమైంది. ఆల్వాల్ కొత్త చెరువులో ఏర్పాటు చేసిన బతకమ్మా పాండు లో నిమజ్జనానికి జి. హెచ్. ఎమ్. సి., విద్యుత్, పోలీస్, పారిశుధ్య సిబ్బంది సమన్వయంతో అన్ని ఏర్పాట్లను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించడం జరిగితుంది. బతకమ్మా పాండు లో నిమజ్జనం చేసిన వ్యర్థాలను పారిశుధ్య సిబ్బంది ఎప్పటికపోయూడు తొలగించడంతో శుభ్రంగా దర్శనమిస్తున్న బతకమ్మా పాండు.

# మహాగణపతి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

-మాజీ వార్డు మెంబర్ పొడుగు అప్పారావు - శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ లడ్డూ వేలంపాటలో లడ్డూను దక్కించుకున్న పొడుగు అప్పారావు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మహాగణపతి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి అని కెపిహెచ్బి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ వార్డు మెంబర్ పొడుగు అప్పారావు అన్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని రమ్య గ్రౌండ్ లో శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డు వేలం పాటలో అప్పారావు 99వేల 999 రూపాయలకు లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ దేవ దేవుడు మహా గణపతి స్వామి వారిని ప్రజలందరూ చల్లగా ఆయురారోగ్యాలతో ఉండేలా ఆశీర్వదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు, భక్తులు, పాల్గొన్నారు.

## అభిమానుల సమక్షంలో ఘనంగా కాంగ్రెస్ నేత

# గంధం రాజు పుట్టినరోజు వేడుకలు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేపీహెచ్బీ కాలనీ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ గంధం రాజు పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. గోపాల్ నగర్ లోని గంధం రాజు నివాసంలో జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథులుగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్, మాజీ పార్లమెంటు సభ్యులు సర్వే సత్యనారాయణ, జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో గంధం రాజు కేక్ కట్ చేశారు. అనంతరం పలువురు నాయకులు కార్యకర్తలు గంధం రాజును శాలువాలతో సత్కరించి పూలబొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కొల్లశంకర్, తులసి రెడ్డి, ఎల్ రాజా, హెచ్ ఎన్ మూర్తి, శివ చౌదరి, గంధం పృధ్వి, కర్ణాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు ఉత్సాహాన్ని కలిగించే సిల్క్ ఎక్స్‌పో

- సత్యసాయి నిగమాగమంలో 9రోజుల లైవ్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో
- భారతదేశ వ్యాప్తంగా పాల్గొన్న 60 మంది ఎగ్జిబిటర్లు
- చేనేత ఆధారిత ఉత్పత్తులు ప్రదర్శన



సోమాజిగూడ/మేజర్ న్యూస్: దేశవ్యాప్తంగా మహిళలను ఆకర్షించే అన్ని రకాల ఉత్పత్తుల హ్యాండ్లూమ్ ఎక్స్‌పోను హైదరాబాద్‌లోని శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్యసాయి నిగమాగమంలో ప్రారంభమయింది. ఈ లైవ్ హ్యాండ్లూమ్ సిల్క్ ఎక్స్‌పోను తొమ్మిదిరోజుల పాటు కొనసాగుతోంది. ఈ ఎక్స్‌పోను బుధవారం మల్లా రెడ్డి విశ్వ విద్యాపీఠ్ వైస్ చైర్మన్ డాక్టర్ సిహెచ్ ప్రీతి రెడ్డి ప్రారంభించారు. ఆసియా పసిఫిక్ మరియు షో కోచ్, సోషలిస్ట్ సుధా జైన్, లైవ్ హ్యాండ్లూమ్ సిల్క్ ఎక్స్‌పో వ్యవస్థాపకురాలు శ్రీమతి శైలజా యముసామి పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవంలో డాక్టర్ సిహెచ్ ప్రీతి రెడ్డి మాట్లాడుతూ "ఎగ్జిబిషన్‌లు ఎల్లప్పుడూ మహిళలకు ఉత్సాహాన్ని కలిగిస్తాయి మరియు ఈ హ్యాండ్‌లూమ్ సిల్క్ ఎక్స్‌పోకు నన్ను ఆహ్వానించినందుకు సంతోషిస్తున్నాను. ప్రతి స్టాల్ ప్రత్యేకంగా ఉన్నాయి. ప్రతి స్టాల్ వివిధ రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. ఇక్కడ కొన్ని కొనుగోళ్లను ఒకే పైకప్పు క్రింద ఉంచడం చాలా అద్భుతంగా ఉంది అన్నారు. లైవ్ హ్యాండ్లూమ్ సిల్క్ ఎక్స్‌పో వ్యవస్థాపకురాలు శైలజా యముసామి మాట్లాడుతూ బెంగాల్, గుజరాత్, మధ్యప్రదేశ్, చందేరి, ఒరిస్సా, తెలంగాణ తదితర రాష్ట్రాలతో సహా భారతదేశ వ్యాప్తంగా 60 మంది ఎగ్జిబిటర్లు తమ చేనేత ఆధారిత ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు. చీరలు, నగలు, డ్రెస్ మెటీరియల్‌లు, బెడ్‌షీట్‌లు, బనారసీ చీరలు, చందేరీ, ఇక్కత్ చీరలు, కాంటా వర్క్ చీరలు, గుజరాతీ వర్క్ చీరలు మరియు ఈ ఉత్పత్తులన్నీ నేరుగా నేతన్నల నుండి, మధ్యవర్తులు లేకుండా ఉంటాయి. చీర కస్టమైజ్ చేయబడింది, రిపీట్ డిజైన్‌లు లేవు, ఇది మా ప్రదర్శన యొక్క ప్రత్యేకత అన్నారు. లైవ్ హ్యాండ్లూమ్ సిల్క్ ఎక్స్‌పో సెప్టెంబర్ 18 నుండి 26, 2024 వరకు ప్రతిరోజూ ఉదయం 11 నుండి రాత్రి 9 గంటల వరకు తెరిచి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు .

# పార్కుల కబ్జాపై ఫలించిన పోరాటం : ఆకుల సతీష్





నిజాంపేట్ మేజర్ న్యూస్ : కె.వి.ఆర్ లేఅవుట్ పార్కుల కబ్జాపై తమ పోరాటం ఫలించిందని బిజెపి నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు ఆకుల సతీష్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మల్లంపేట నందు కెవిఆర్ లేఔట్ లో బిఆర్ఎస్ నాయకుడు నరేష్ మరికొంతమంది కలిసి దాదావు 100 కోట్ల విలువ పది పార్క్ స్థలాలు కబ్జా చేసుకుని, నకిలీ పేరు, ఫోటోతో కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారని దుండిగల్ కమిషనర్, కలెక్టర్ లకు పలుమార్లు ఫిర్యాదు చేసామన్నారు. అడిషనల్ కలెక్టర్ అభిషేకాగస్త్య ఉత్తర్వుల ఆధారంగా పార్క్ స్థలాల్లో కూల్చివేతలు చేపట్టగా మధ్యలోనే ఇద్దరు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల అడ్డుకున్నట్లు తెలిపారు. అనుమతులు రద్దు చేసి కూల్చివేయాలని అడిషనల్ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చిన అమలు చేయని దుండిగల్ కమిషనర్ పాత్ర టిఆర్ఎస్ నాయకులకి అనుకూలంగా పనిచేస్తున్నారనే దానిపై హైడ్రా కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆగస్టు 28 రాత్ర ఎల్ఎన్ బార్ కాల్పుల ఘటన తర్వాత నిందితుడైన దుండిగల్లో నరేష్ ఆగడాలపై మేడ్చల్ డిసిపి కోటిరెడ్డిని కలిసి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయగా, తక్షణమే స్పందించిన డీసీపీ మల్లంపేట కెవిఆర్ లేఔట్ లో పార్కుల కబ్జా, ఫోర్జరీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లపై దర్యాప్తు జరపమని ఆదేశించారని, ఇదే సమయంలో కెవిఆర్ లేఅవుట్ వేసిన నిజమైన ఏ.వీ. రామరాజు ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ జరువుతున్నారని తెలిపారు. నరేష్ అనే వ్యక్తి గతంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలుపై, పత్రిక విలేకరులపై దాడులు చేయడమే కాకుండా ఓ బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధికి కుడి భుజంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రిజిస్ట్రేషన్ కు సహకరించిన ఎమ్మార్వో, దుండిగల్ కమిషనర్ సత్యనారాయణ పాత్ర వారి గ్యాంగ్ అక్రమ ఆయుధం కలిగి ఉండడమే కాకుండా, ఆయుధాన్ని వినియోగించడంలో దొరికి, రిమాండ్లో ఉన్న వీరుపై పూర్తిస్థాయి విచారణ జరిపి, వీరి వెనక ఉన్న ప్రజాప్రతినిధుల పాత్రపై కూడా విచారణ జరపాలని, అదేవిధంగా నరేష్ కొన్న ఆయుధం ఎవరికోసం తెచ్చారు అనే దానిపై లోతైన విచారణ జరపాలని కోరారు. గతంలో నరేష్ చేసిన ఆగడాలు, అక్రమాయుధం విషయంలో జీడిమెట్ల, దుండిగల్ పోలీసు అధికారులు ముఖ్యంగా మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి భవిష్యత్తులో నరేష్, వారి వర్గం మళ్లీ నేరాలు చేయకుండా అరికట్టడంలో చూపిస్తున్న శ్రద్ధకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్, ముఖేష్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో

# ప్రశాంతంగా వినాయకుల నిమజ్జనం

### 9731 వినాయకుల నిమజ్జనం


GANESH IDOL IMMERSION REPORT 2024

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగాయని పోలీస్ అధికారులు తెలిపారు. జిహెచ్ఎంసి అధికారులు నిమజ్జనం కోసం ఏర్పాట్లను చేశారు. బుధవారం వరకు గణనాథుల నిమజ్జనం ప్రశాంతంగా సాగిందని అధికారులు వెల్లడించారు. శేరిలింగంపల్లి జోనల్ పరిధిలో 9731 విగ్రహాలను నిమజ్జనం చేసినట్టు అధికారులు వెల్లడించారు. యూసఫ్ గూడలో ఏర్పాటు చేసిన కొలనులో 428 , శేరిలింగంపల్లి గోపి చెరువులో 1302, దుర్గం చెరువులో 1521, మాల్కం చెరువులో 1293, చాకలి చెరువులో 237, పీజేఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కొలనులో 509 , మంజీరా రోడ్డు ప్రకాష్ నగర్ 261 ,జెపి నగర్ లో 962 , చందానగర్ లో 369 ,దీప్తిశ్రీనగర్ లో 109 ,రామసముద్రం కొలనులో 937 సాకిచెరువులో 1590 విగ్రహాలను నిమజ్జనం చేసినట్టు వెల్లడించారు.



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా చెరువు వద్ద వినాయక నిమర్జనం ప్రశాంతంగా ముగిసినట్లు స్థానిక కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి తెలిపారు. అయన కాప్రా చెరువు వద్దనే ఉండి గణనాథులకు స్వాగతం పలుకుతూ నిమర్జనం కార్యక్రమం ప్రశాంతంగా జరిగేటట్లూ తగిన కృాఎషి చేశారు. ఈ సందర్బంగా అన్ని విధాలుగా సహాకరించిన జిహెచ్ ఎంసీ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ,జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ,అన్ని శాఖల అధికారులకు,పోలీస్ శాఖ అధికారులకు,ట్రాఫిక్ పోలీసు,భాగ్యనగర ఉత్సవ కమిటీ సభ్యులకు,గ్రీన్ సైనిక్ పురి వాలంటీర్స్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## కలిసికట్టుగా ఉంటూ

# అభివృద్ధికి కృషి చేయాలి

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా ఉంటూ కాలనీల అభివృాఎద్ధికి కృాఎషి చేయాలని, నూతన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు మా మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం 132 - జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎన్ క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులంతా ఐకమత్యంగా ఉంటూ అసోసియేషన్ అభివృాఎద్ధికి కృాఎషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దండమూడి ఎన్ క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులు కిరణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ వేణు గోపాల్, కోశాధికారి నాగరాజు వుప్పాల, ఇందిరా రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వినయ్ మిశ్రా, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణంను పరిరక్షిద్దాం



## పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సుమిత్ర నగర్ కాలనీ లో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎంతోమంది దేవుళ్ళు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది విగ్నేశ్వరుడని అన్నారు. ఆదిదేవుడుగా కొలుస్తారు అని ఏనుగు తల, మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండటంచేత ఏకదంతుడుగా కీర్తించబడుతున్నాడు అని అన్నారు. సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరూ ఘనంగా జరుపుకుంటారు అని ఎమ్మెల్యే గాంధీ గారు తెలియజేసారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు.మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం అని చెప్పారు. చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరారు. అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని అన్నారు. మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, క్రాంతి, శ్రీనివాస్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సర్టిఫైడ్ లైఫ్ సైన్సెస్ 3జివి ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో ప్రపంచంలోనే మొట్టమొదటి ఐయఫ్‌సి-ఈడిజిఈ కల్గిన అధునాతన సర్టిఫైడ్ లైఫ్ సైన్సెస్ సదుపయం 3జివి ని తెలంగాణ ఐటీ , పరిశ్రమల మంత్రి, డి. శ్రీధర్ బాబు ప్రారంభించారు. లైఫ్ సైన్సెస్ ఆవిష్కరణలు మరియు వృద్ధికి ప్రధాన కేంద్రమైన జీనోమ్ వ్యాలీ, ఈ రంగాన్ని అభివృద్ధి చేయడంలో రాష్ట్ర నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఆర్ఎక్స్ ప్రొపెల్లెంట్ యాజమాన్యంలో, 3జివి రూ.105 కోట్ల పెట్టుబడితో బహుళ-అద్దెదారుల సౌకర్యంతో, 150,000 చదరపు అడుగుల స్థిరమైన మౌలిక సదుపాయాలతో 1,000 మందికి పైగా ఆతిథ్యం ఇస్తుంది. ఈ సౌకర్యం అన్ని పరిమాణాల కంపెనీల కోసం రూపొందించబడిన అధునాతన ల్యాబ్ స్థలాలతో పర్యావరణ బాధ్యతను నొక్కి చెబుతుంది. జీనోమ్ వ్యాలీ కనెక్ట్ 2024 ఈవెంట్‌లో భాగమైన విజన్ ఫోరమ్‌లో పాల్గొనేందుకు మంత్రి శ్రీధర్ బాబు సైనోపోలిస్‌ను కూడా సందర్శించారు, ఈ సందర్భంగా జీనోమ్ వ్యాలీ ఫేజ్ 2లో 300 ఎకరాల అంతర్జాతీయ లైఫ్ సైన్సెస్ కారిడార్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ లైఫ్ సైన్సెస్



స్క్వేర్ (హెచ్ఐఎల్ఎస్) బ్లూప్రింట్ మరియు లోగోను మంత్రి ఆవిష్కరించారు హెచ్ఐఎల్ఎస్ అత్యాధునిక సౌకర్యాలు మరియు ప్రపంచ సహకారాన్ని పెంపొందించడానికి సిద్ధంగా ఉంది. హైదరాబాద్ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ రంగంలో ఇది కీలక పాత్ర పోషిస్తోంది.

## శ్రీ స్వామి వివేకానంద నగర్ సేవాసమితి లడ్డు 3,90,116



అల్లాపూర్, మేజర్ న్యూస్ :శ్రీ స్వామి వివేకానంద నగర్ సేవా సమితి. నిర్వహించిన అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కూకట్పల్లి ఎమ్మెల్యే కంటెస్టెంట్ ముమ్మరెడ్డి ప్రేమ్ కుమార్. తదనంతరం స్వామి వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుని లడ్డు ని 3,90,116/- కైవసం చేసుకున్న లికునావత్ మోహన్ దక్కించుకున్నారు. మరియు శ్రీ భునిల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డూని 180,116/- లకు కైవసం చేసుకున్న త్రైల గోపాల్ వేలం పాటలో దక్కింది.వీరిని శ్రీ వివేకానంద నగర్ సేవా సమితి చైర్మన్ లిపులిగొల్ల శ్రీనివాస్, వివేకానంద నగర్ కంటెస్టెడ్ ప్రెసిడెంట్ యాదవ రెడ్డి మరియు శ్రీ వివేకానంద సేవ సమితి అధ్యక్షులు గంగుమళ్ల వరప్రసాద్, వారిని శాలువాతో సత్కరించి వారిని అభినందించడం జరిగింది.

## పేదింటి యువతి వివాహానికి రూ 10 వేల సహాయం



మౌలాలి, మేజర్ న్యూస్: పేదలను ఆదుకోవడంలోనే మానవత్వం దాగి ఉందని పీఎన్ ఆర్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు, మల్కాజిగిరి కాంగ్రెస్ నేత పిట్టల నాగరాజు అన్నారు. బుధవారం ఆయన, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు ఓ పేదింటి యువతి వివాహా ఖర్చుల నిమిత్తం తన వంతుగా10 వేలు రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ..పేదరికంతో బాధపడుతున్న వారికి, ప్రతి ఒక్కరూ తమకు తోచిన రీతిలో చేతనయినంత సహాయం చేస్తే అది వారికి ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. సామాజిక సేవే 'పీఎన్ ఆర్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్' సేవా సంస్థ ఏకైక ధ్యేయమని తెలిపారు. ఆ దిశగానే మున్ముందు తమ సేవా సంస్థ ముందడుగు వేస్తుందని ఆయన వెల్లడించారు. తమకు సహాయం చేసినందుకు యువతి కుటుంబీకులు ఈ సందర్భంగా నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సరూర్‌నగర్‌లో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం-కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :గణేష్ నిమ్మజనం కార్యక్రమంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేసిన జిహెచ్ఎంసి ,పోలీస్, వాటర్ బోర్డ్ , ఎలక్ట్రిసిటీ సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్,లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి. తెలుగు ప్రజలు ప్రతిష్టాత్మకంగా చేసుకునే గణేష్ నవరాత్రులు పండుగ ఒకటి. నవరాత్రులు వినాయకుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అనంతరం చేపట్టే నిమ్మజన కార్యక్రమం లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం హర్షనీయమన్నారు.కార్యక్రమంలో సరూర్ నగర్ సీఐ సైది రెడ్డి, ఎస్సై మారయ్య, సరూర్ నగర్ డీసీ సుజాత శ్రీధర్, ఎల్బ్ నగర్ డీసీ సేవ ఇస్లావత్, శానిటేషన్ చందన, నగేష్ నాయక్,నాయకులు శ్రీధర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి తదితరులు వున్నారు.

## శ్రీ చక్రధర్ నగర్ కాలనీ విఘ్నేశ్వరుడి లడ్డువేలం పాటలో లడ్డూను దక్కించుకున్న సూర్యచంద్రరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీ చక్రధర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవిత నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్వామి వారి లడ్డును వేలం పాట నిర్వహించారు. వినాయక లడ్డు వేలం పాటలో కాలనీ వాసి సూర్యచంద్రరావు రెండు లక్షల ఇరవై వేలకు రూపాయలకు స్వామి లడ్డును దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చక్రధర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు వై. ప్రసాదరావు, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జం సందర్భంగా అన్న ప్రసాదం పంపిణీ



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్. గణనాథుడి నిమజ్జనం వేడుకలను పరస్కరించుకొని వాసవి సేవా సంఘం ఎర్రగడ్డ శాఖ ఆద్వర్యంలో మంగళవారం వెయిల సంఖ్యలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఎర్రగడ్డ గోకుల్ థీయేటర్ ప్రక్కన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సంఘం వారు ఉదయం టిఫిన్స్‌తో ప్రారంభించి సాయంత్రం 4 గంటల వరకు అన్న ప్రసాద రూపంలో భక్తులకు ఆకలి తీర్చారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు దుందిగల్ల శేఖర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి అంగుఆర్భాటాలు లేకుండా నిర్వహించాలన్న సంకల్పముతో వాసవి సేవా సంఘం ఆద్వర్యంలో 10 సంవత్సరాల క్రితం అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము దుందిగళ్ళ రమేష్ గుప్త , ఈ సాయికుమార్, ఎం.సంతోష్ అలాగే సంఘం సభ్యుల సహాకారంతో దిగ్విజయంగా ప్రతీ యేడు భక్తులకు అన్నప్రసాదం అందజేయండతో పాటు కాలుష్య నియంత్రణకు తమ వంతు కృషి చేయాలన్న తలంపుతో మేము ప్రతీ సంవత్సరం మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

## తెలంగాణ అమరులను కాంగ్రెస్ గుర్తించాలి : లోక్ దళ్



సైఫాబాద్/మేజర్ న్యూస్ :తెలంగాణ ఉద్యమం లో అశువులు బాసిన అమరుల, కుటుంబా లకు తెలంగాణ ప్రభుత్వం తగిన న్యాయం చేస్తూ, వారికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని భారత జాతీయ లోక్ దళ్ పార్టీ, జాతీయ. కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర, అధ్యక్షులు. పుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ విమోచనంఅనే పదం అర్ధరహితమని,తెలంగాణ ఉద్యమం ద్వారా ఏర్పడిన తెలంగానే నిజంఅని పుల్లూరు స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి పోరాట అమరుల పై, వారి కుటుంబాలపై జాలి ఉంటే తగిన న్యాయం రేవంత్ రెడ్డి చేయాలని, గత ప్రభుత్వం పై నిందలు మానుకోవాలని పుల్లూరు హితవు పలికారు. మతాల మధ్యలో వైషమ్యాలు సృష్టిస్తున్న మోడీ సర్కార్ ఎంతో కాలం మనుగడ సాగించలేదని జోష్యం చెప్పారు. ఇకనైనా తెలంగాణ అమరుల కుటుంబాలను ప్రభుత్వం గుర్తించి తగిన న్యాయం చేయాలనీ పుల్లూరు కోరారు.

## వేలంపాటలో వినాయకుడి లడ్డుని కైవసం చేసుకున్న లండన్‌లో చదువుతున్న తెలంగాణ అమ్మాయి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఎం.సి.హెచ్. కాలనీలో అవిజ్ఞా ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 11 రోజుల పాటు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి లడ్డును అసోసియేషన్ వారు వేలం పాట నిర్వహించారు. వేలంపాటలో స్థానికులు పాల్గొన్నప్పటికీ పది వేలతో మొదలయిన వేలంపాట చివరకు 80 వేలకు లండన్‌లో చదువుకుంటున్న అదే కాలానికి చెందిన రాగిరి రుచితా గౌడ్ దక్కించుకున్నారు. ఈ లడ్డును రుచిత అన్నయకి అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ మెంబర్స్, స్థానికులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి నియోజక వర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ఏవిబి పురం, దయారుగూడ లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తో కలిసి కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు సందర్శించి వినాయకునికి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ఎస్ఎస్ భవనంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు

## నిర్వహించిన సామాజిక కార్యకర్త ఎస్‌హెచ్ ప్రొడక్షన్ అధినేత తోకల తిరుమల్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలను సామాజిక కార్యకర్త, ఎస్ హెచ్ ప్రొడక్షన్ అధినేత తోకల తిరుమల్ బుధవారం మిత్రులతో కలిసి ఘనంగా నిర్వహించారు. బుధవారం హైదర్గూడా లోని ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన ఈ వేడుకలలో టిపిసిసి సెక్రెటరీ దయానందుతో కలిసి కేకును కట్ చేసి మిత్రులందరికీ పంచారు. వివిధ ఆసుపత్రులు, అనాధాశ్రమాలలో పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గల్ఫ్ కార్మికుల సమస్యలు మరియు వారి కుటుంబాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి, జీవో నెంబర్ 205 విడుదల చేయించిన ఎమ్మెల్యేకు తామంతా రుణపడి ఉంటామని అన్నారు. ఈ జీవో విడుదలలో సహకరించిన రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ ,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ జిల్లాలో ప్రజల మనిషిగా పేరు సంపాదించాడని అన్నారు. తన సొంత నియోజకవర్గంలో ప్రజలకు ఏ ఆపద వచ్చిన ముందుండే వ్యక్తి శ్రీనన్న అన్నారు. సాధారణ కుటుంబంలో పుట్టి స్వశక్తితో ప్రజల మధ్య నిత్యం ఉంటూ ప్రజా ప్రతినిధిగా రూపుదిద్దుకున్న వ్యక్తి ఆది శ్రీను అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ కన్వీనర్ జనగాం రాజేశ్వరరావు, స్టాంప్ వెండర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నేతల ప్రశాంత్, జై భీమ్ సైనిక ఫౌండేషన్ అధ్యక్షులు కలకోటి సత్యనారాయణ, ప్రముఖ సినీ నిర్మాత మేరు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# 2.65 లక్షలు పలికిన ఛత్రపతి శివాజీ క్రాంతి సంఘ్ గణనాధుడి లడ్డూ

**● వేలం పాటలో లడ్డూను దక్కించుకున్న శశిధర్‌రెడ్డి ● శశిధర్‌ను ఘనంగా సత్కరించిన చింతల రవికుమార్**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం రామగిరి క్షేత్రంలో ఛత్రపతి శివాజీ క్రాంతి సంఘ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఘణనాదుడి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉత్సవాలకు పెద్ద ఎత్తున కాలనీల వాసులు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఉత్సావలను ఎంతో వైభవంగా నిర్వహించిన సంఘ్ అధ్యక్షుడు, బిఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ ప్రసిడెంట్ చింతల రవికుమార్‌కు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఉత్సవాలలో చివరి రోజు నిర్వహించిన స్వామి వారి లడ్డూను వేలం పాట హోరా హోరీగా సాగింది. ఈ వేలం పాటలో లడ్డూను శశిధర్‌రెడ్డి 2.65 లక్షల రూపాయలకు దక్కించుకున్నారు. ఈసందర్భంగా సంఘ్ అధ్యక్షుడు చింతల రవికుమార్ శశిధర్‌ను శాలువాతో సత్కరించి లడ్డూను అందజేశారు. ఈ సందర్భంగా చింతల రవికుమార్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ క్రాంతి సంఘ్ గత ఆధ్వర్యంలో 38 సంవత్సరాలుగా వినాయక నవరాత్రి ఉత్సాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, ప్రతి సంవత్సరం స్వామి వారి మండపాన్ని సరికొత్త హంగులతో రూపుదిద్ది ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. విశేషంగా హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మండప వద్ద తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం యువకుల నృత్యాలు, ఆట పాటలతో సందడిగా సాగింది.



వనస్థలిపురం రామాలయం నుంచి ప్రారంభమైన నిమజ్జనం కార్యక్రమం రైతు బజార్, వనస్థలిపురం కాంప్లెక్స్, గణేష్ టెంపుల్, పోలీస్‌స్టేషన్ మీదుగా పనామాచౌరస్తా వరకు వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ క్రాంతి సంఘ్ గణనాధుడికి వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం వారు ఏర్పాటు చేసిన స్వాగత వేదిక ఘన స్వాగతం పలికింది.

# హింసను ప్రేరేపించేలా వ్యాఖ్యలు చేయడం తగదు : పున్నారెడ్డి



కొంపల్లి మేజర్ న్యూస్ : ఏఐసీసీ అగ్రనేత పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై హింసను ప్రేరేపించేలా బిజెపి, శివసేన నాయకులు తరచుగా వ్యాఖ్యలు చేయడం తగదని టిపిసిసి రాష్ట్ర ప్రధాన, కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. బుధవారం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా బిజెపి, శివసేన నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా ఉన్నాయని, ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్ బేగ్, రషీద్ భాయ్, కృాఎష్ణ గౌడ్, లాల్ మహమ్మద్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 1.81 లక్షలు పలికిన సహారా గేటెడ్ కమ్యూనిటీ గణనాధుడి లడ్డూ

## వేలం పాటలో దక్కించుకున్న భువనేశ్వరి గ్రూప్ ఆనందస్వామి - భవాని దంపతులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సహారా స్టేట్స్ గేటెడ్ కమ్యూనిటీ కాలనీలోని సహారా ఉత్సవాల హడ్‌హాక్ కమిటి ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల చివరి రోజు నిర్వహించిన స్వామి వారి లడ్డూ వేలం పాట హోరీ హోరీగా సాగింది. ఈ సందర్భంగా కాలనీ బహర్ సముదాయాలకు చెందిన భువనేశ్వరి గ్రూప్ అధినేత ఆనంద స్వామి - భవాని దంపతులు స్వామి వారి లడ్డూను 1,81081 లక్షల రూపాయలకు దక్కించుకున్నారు. నిర్వాహకులు లడ్డూను ఆనంద స్వామి భవాని దంపతులకు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సయ్యద్ జానీ, ఉపాధ్యక్షులు మేకల ప్రభాకర్‌రెడ్డి, అడ్‌హాక్ కమిటి సభ్యులు తులసమ్మ, మేకల వెంకట్‌రెడ్డి, కన్నా మహేష్, వేముల పృధ్వీ చౌదరి, సౌభాగ్య, లక్ష్మీ, నీలమ్మ, మిట్టు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## నవ భారత సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లడ్డును కైవసం చేసుకున్న చాట్ల సురేష్‌కుమార్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః జియాగూడ ఇమాంపురాలోని నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలోగల లడ్డుకు వేలం పాట నిర్వహించగా,ఈ వేలం పాటలో చాట్ల సురేష్‌కుమార్ పాల్గొని 25 కిలోల లడ్డును రూ.60,500లకు వేలంపాట పాడి లడ్డును కైవసం చేసుకున్నారు. అదేవిధంగా చిన్న లడ్డుకుకూడ వేలం పాట నిర్వహించగా,ఏన్నాల శ్రీనివాస్ రూ.7,100కు లడ్డును కైవసం చేసుకునానరు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ ప్రత్యేకంగా లడ్డును కైవసం చేసుకున్న వారిని ఘనంగా సత్కరించారు.

# లైబ్రరీలో ఎగిరిన జాతీయ జెండా



తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ లో ప్రజా పాలన దినోత్సవం సందర్భముగా హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ పర్సన్ - ఇన్చార్జ్ శ్రీ పలని కదిరవన్ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎందరో మహానుభావులు త్యాగ ఫలితమే తెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి పి.పద్మజ గారు, తెలంగణ జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యగుల సంఘం అధ్యక్షుడు అయోధ్య గారు, సిటీ సెంట్రల్ లైబ్రరీ గ్రంధపాలకురాలు చంద్రకళ గారు,హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యాలయ సిబ్బంది టెక్నికల్ సెక్షన్ సిబ్బంది, సీటీ సెంట్రల్ లైబ్రరీ ఉద్యోగులు మరియు పాఠకులు,విద్యార్థులు పాల్గొన్నారు: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## జియాగూడలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పర్యవేక్షించిన సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వినాయక సామూహిక శోభయాత్ర నిమజ్జనం ఏర్పాట్లను మంగళవారం ఉదయం సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ ఆధ్వర్యంలో నిమజ్జనం ఏర్పాట్లను దగ్గర ఉండి పరిశీలించారు. ప్రధాన జంక్షన్లవద్ద వినాయక నిమజ్జనంకు బయలుదేరే వినాయక విగ్రహాలు నిమజ్జనంకు బయలుదేరేందుకు డి.సి.పి.లు,ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు దగ్గర ఉండి శాంతిభద్రతలను పర్యవేక్షించారు. ఈ వినాయక మండపాలు త్వరగా సామూహిక శోభయాత్రకు బయలుదేరేందుకు కిందిస్థాయి పోలీసు అధికారులద్వారా మండపాల నిర్వాహకులకు తగిన దిశా,నిర్దేశం చేయించేందుకు తనవంతు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.పి.ఎస్. ఆఫీసర్ సుభాని నాగ్‌రాలే,జోన్ అదనపు డి.సి.పి. మహ్మద్ అశ్వాఖ్,ఏ.సి.పి. మునవర్,డి. నర్సింహాచారి,ఇన్‌స్పెక్టర్లు కొరానీ సునీల్,పి.శంకర్‌రావు,పలువురు ఎస్.ఐ.లు,పోలీసులు,అదనపు పోలీసు బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధాప్యంలో ఫ్యామిలీపై ఎందుకు ఆధారపడాలి?

**● రిటైర్మెంట్ ప్రణాళికలకు ప్రాధాన్యత ఇవ్వండి ● బంధన్ ఏఎంసీ సేల్స్, మార్కెటింగ్ హెడ్ గౌరబ్ పారిజా**



సోమాజిగూడ/మేజర్ న్యూస్ :భారతీయ కుటుంబాలు సన్నిహితంగా ఉంటాయని, పిల్లలు స్థిరపడే వరకు తల్లిదండ్రులు చూసుకోవడం, వృద్ధాప్యంలో పిల్లలు చూసుకోవడం ఇక్కడ హృదయాన్ని కదిలించే ఆచారమని బంధన్ ఏఎంసీ సేల్స్, మార్కెటింగ్ హెడ్ గౌరబ్ పారిజా తెలిపారు. అయితే, కాలం మారిన కొద్దీ భారతీయుల జీవన విధానం కూడా మారుతుందన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకోవడం పిల్లల నైతిక బాధ్యత అన్నారు. ఇది ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో పాతుకుపోయిందని తెలిపారు. ఒకప్పుడు వృద్ధులకు భద్రత కల్పించిన సంప్రదాయ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఇప్పుడు అణు కుటుంబాలకు దారి తీస్తుందన్నారు. ఈ మార్పు పెరుగుతున్న జీవన వ్యయాలు, పెరుగుతున్న జీవన కాలపు అంచనాలతో పాటు ఆర్థికపరమైన అంశాలను పెంచిందన్నారు. ఇది పదవీ విరమణ ప్రణాళిక తక్షణ అవసరాన్ని నొక్కి చెబుతుందని పేర్కొన్నారు. తెలివిగా ప్లాన్ చేసుకోవడానికి పరపతి పొందగలిగే సేవలను అందించే విశ్వసనీయ ఆర్థిక సలహాదారులు, ప్రసిద్ధ ఆర్థిక సంస్థలు ఉన్నాయన్నారు. పదవీ విరమణలో పిల్లలు మద్దతు ఇస్తారనే భారతదేశంలో నిరీక్షణకు దారి తీస్తుందన్నారు. కుటుంబ మద్దతు, పిల్లలపై ఆధారపడటం అనేది ఆధునిక భారతదేశంలో పెరుగుతున్న పట్టణీకరణ, ఆర్థిక ఒత్తిళ్లతో ఇది ఆచరణ సాధ్యం కాని ప్రతిపాదనగా మారిందన్నారు. మారుతున్న సామాజిక, ఆర్థిక డైనమిక్స్, పెరుగుతున్న అంచనాలు, జీవన వ్యయాలు వ్యక్తులు స్వతంత్ర పదవీ విరమణ ప్రణాళిక అవసరాన్ని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. సాంస్కృతిక అంచనాలను మార్చడం, ఆధునిక పదవీ విరమణ ప్రణాళిక వ్యూహాలను స్వీకరించడం ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం సరైన చర్య అన్నారు. 2024 నాటికి ఐదుగురు భారతీయులలో ఇద్దరు ఇంకా పదవీ విరమణ ప్రణాళికను ప్రారంభించలేదన్నారు. అయితే 61 శాతం మంది తమ పొదుపు 10 సంవత్సరాలలో తగ్గిపోతుందని ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఈ సంసిద్ధత లేకపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ముఖ్యంగా 2031 నాటికి భారతదేశం పదవీ విరమణ జనాభా 41 శాతం పెరుగుతుందని అంచనా వేయబడిందని తెలిపారు. కారు, ఇల్లు కొనడం వంటి ఇతర తక్షణ ఆర్థిక లక్ష్యాలను నెరవేర్చడంలో బిజీగా ఉన్నందున.. ప్రస్తుత సంపాదన తక్షణ ఆర్థిక లక్ష్యాలను, పదవీ విరమణ పొదుపులను ఒకేసారి చేరుకోవడానికి మద్దతు ఇవ్వదన్నారు. యువ సంపాదనపరులు, మధ్య వయస్సులు, పదవీ విరమణ ప్రణాళిక విషయానికి వస్తే, చిన్నవి కానీ సాధారణ విరాళాలు కూడా కాలక్రమేణా గణనీయంగా పెరుగుతాయని అర్థం చేసుకోవాలన్నారు. పదవీ విరమణ ప్రణాళిక సంక్లిష్టత సరైన జ్ఞానం, మార్గదర్శకత్వం లేకుండా చేపట్టినట్లయితే, అది ఒక నిరుత్సాహకరమైన పనిగా కనిపించవచ్చని తెలిపారు. రిటైర్మెంట్ తర్వాత స్థిరమైన ఆర్థిక భవిష్యత్తును పొందే ప్రయత్నంలో ఒకరి పెట్టుబడులను తెలివిగా ప్లాన్ చేసుకోవడానికి పరపతి పొందగలిగే సేవలను అందించే విశ్వసనీయ ఆర్థిక సలహాదారులు, ప్రసిద్ధ ఆర్థిక సంస్థలు ఉన్నాయన్నారు.

# సీఐఐ యొక్క డిజిటల్ సక్షం ప్రాజెక్ట్ నుండి ఎంఎస్ఎంఇ సెక్టార్ డిజిటల్ బూస్ట్



హైదరాబాద్, మేజర్ న్యూస్: కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ యొక్క వినూత్న చొరవ ప్రాజెక్ట్ డిజిటల్ సక్షమ్‌తో తెలంగాణలోని ఎంఎస్ఎంఇ రంగం డిజిటల్ టెక్నాలజీల ప్రయోజనాన్ని పొందుతోంది. ప్రాజెక్ట్ డిజిటల్ సక్షం మాస్టర్ కార్డ్ సెంటర్ ఫర్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ భాగస్వామ్యంతో డిజిటల్ టూల్స్, మైక్రో ఎంటర్‌ప్రైజెస్ మధ్య అంతరాన్ని తగ్గించింది. ఈ ప్రాజెక్ట్ తెలంగాణలో గణనీయమైన ప్రగతిని సాధించింది, హైదరాబాద్ %ఽ% పోచంపల్లిలో 10,053 ఎంఎస్ఎంఇ లకు ఆకట్టుకునే ఔట్రీచ్‌తో తన మిషన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది, 2,132 వ్యాపారాలకు శిక్షణను అందించింది. 1,654 ఎంటర్‌ప్రైజెస్ దత్తత రేటును సాధించింది. సిఐఐ నేషనల్ ఎంఎస్ఎంఇ కౌన్సిల్ కో-ఛైర్మన్ ఎం. పొన్నుస్వామి, ప్రోగ్రామ్ యొక్క విజయంపై మాట్లాడారు. "డిజిటల్ సక్షం చొరవ తెలంగాణ ఎంఎస్ఎంఇ రంగాన్ని రూపాంతరం చెందింది. అవసరమైన డిజిటల్ సాధనాలు మరియు నైపుణ్యాలతో పారిశ్రామికవేత్తలను సన్నద్ధం చేయడం ద్వారా, మేము వృద్ధి, స్థిరత్వాన్ని ప్రోత్సహిస్తున్నాము. గ్లోబల్ పోటీతత్వం హైదరాబాద్‌లోని ప్రోగ్రామ్ యొక్క విజయం డిజిటల్ పరివర్తనను స్వీకరించడానికి స్థానిక వ్యాపారాల ఆసక్తిని ప్రదర్శిస్తుంది, తద్వారా డిజిటల్ వ్యాపార పద్ధతులకు అప్‌డేట్ చేయడంలో మైక్రో ఎంటర్‌ప్రైజెస్‌ను పరిమితం చేసే అనేక అడ్డంకులను తొలగిస్తుంది. 13 రాష్ట్రాలు మరియు 55 క్లస్టర్‌లలో అన్ని కంటెంట్‌లు అందుబాటులో ఉన్నాయి. తెలంగాణలో సూక్ష్మ సంస్థలు ఎదుర్కొంటున్న సమస్య యొక్క లోతును అర్థం చేసుకోవడానికి స్థానిక శిక్షకులను నియమించారు. ఎంటర్‌ప్రైజెస్ ఫిజికల్ నుండి డిజిటల్ పేమెంట్‌లకు మారడం, ఉద్యమం పోర్టల్ రిజిస్ట్రేషన్, పన్నుల ఇ-ఫైలింగ్, వెబ్‌సైట్ డెవలప్‌మెంట్, సోషల్ మీడియా మార్కెటింగ్ మరియు డిజిటల్ ట్రేడ్ అవకాశాలను అన్వేషించడంలో సహాయం చేస్తుంది. తెలంగాణలో డిజిటల్ సక్షం ప్రభావం అనేక విజయగాథల ద్వారా స్పష్టంగా కనిపిస్తుంది. పోచంపల్లికి చెందిన సీతా వైష్ణవి తన మామగారి పక్షవాతం కారణంగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంది.

# సాహిత్యం ఆనందంతో పాటు సామాజిక ప్రయోజనాన్ని కలిగించాలి

## ప్రముఖ రచయిత్రి, విమర్శకురాలు డా. వాడ్రేవు వీరలక్ష్మి దేవి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సాహిత్య ప్రయోజనం ఆనందమా ఉపదేశమా అనే విషయంలో వాదోపవాదాలు ఎన్ని ఉన్నా సాహిత్యం ఆనందం కలిగించడంతోపాటు సామాజిక ప్రయోజనాన్ని సాధించేదిగా కూడా ఉండాలని ప్రముఖ రచయిత్రి, విమర్శకురాలు డాక్టర్ వాడ్రేవు వీరలక్ష్మీ దేవి అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో సాగుతున్న పరిణత వాణి ప్రసంగ పరంపరలో ఆమె బుధవారం తమ జీవితం, సాహిత్యాన్ని గురించి ప్రసంగించారు. అసమానతలు ఉన్న సమాజాన్ని సంస్కరించడం కూడా సాహిత్య ప్రయోజనాల్లో ఒకటని ఆమె తెలిపారు. మంచి రచయితలుగా ఎదగడానికి సాహిత్య అధ్యయనం చాలా ముఖ్యమని, అయితే ఇప్పటి రచయితలు అధ్యయనానికి ఎక్కువగా ప్రాధాన్యం ఇవ్వటం లేదని వీరలక్ష్మీ అన్నారు. చిన్నప్పటి నుంచి తమ తండ్రి చెప్పిన కథలు, చదివించిన పుస్తకాలతో పాటు గురువుల ప్రేరణ, సాహిత్య అధ్యయనం తనను సాహితీవేత్తగా మలిచాయని వివరించారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి ప్రసంగిస్తూ పరిణతవాణి ప్రసంగాలను పుస్తక రూపంలో అందిస్తున్నామని, ఇవి చదివిన వారికి ఎంతో స్ఫూర్తిని కలిగిస్తాయని చెప్పారు. ఇప్పటివరకు 110 మందికి పైగా ప్రసంగాలు చేశారని, అవి తెలుగు భాషా సాహిత్యాల గొప్పదనాన్ని చాటి చెబుతాయని వివరించారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతోపన్యాసం చేస్తూ డాక్టర్ వీరలక్ష్మీ దేవి కథ, నవల, సాహిత్య విమర్శ, అనువాదం వంటి అనేక ప్రక్రియలలో అద్భుతమైన రచనలు చేశారని తెలిపారు. ఏ ప్రక్రియ చేపట్టినా రచన పరిణితి ఆమెలో కనిపిస్తుందని అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాచ్య కళాశాల ప్రధానా చార్యులు డాక్టర్ ఏ. సిల్మా నాయక్ సమావేశకర్తగా పాల్గొన్నారు.

# వెంకటేశ్వర్ నగర్ 35 బ్లాక్ వద్ద లక్ష 75 వేలకు లడ్డు కైవసం చేసుకున్న గౌని శ్రీనివాస్ సాగర్

**వినాయకుడి గళ్ళ పెట్టెను 37వేలకు పాడుకున్న గడ్డమీది రామ్ నారాయణ సాగర్**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్లో గల వెంకటేశ్వర్ నగర్ 35 బ్లాక్ వద్ద కొలువుదిరి ఉన్న గణనాథుని వద్ద మంగళవారం రాత్రి నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. అంతకుముందు జరిగిన లడ్డు వేలం పాటలో పలువురు పాల్గొనగా వెంకటేశ్వర్ నగర్ కు చెందిన గౌని శ్రీనివాస్ సాగర్ లడ్డు వేలం పాటలో పాల్గొని 1,75,000 కైవసం చేసుకున్నారు. అలాగే గల్లా పెట్టే వేలం పాటలో పాల్గొన్న గడ్డమీది రామ్ నారాయణ సాగర్ 37 వేల రూపాయలకు గల్లను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా 35 బ్లాక్ వినాయక భక్త బృందం సభ్యులు లడ్డును పొందిన సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# జీవితసారాన్ని భోధించేదే ఫాలూన్ దఫా



సోమాజిగూడ/మేజర్ న్యూస్: సత్యం దయ సహనం అనే మూడు అంశాల ఆధారంగా ఒక మనిషి తన జీవితాన్ని ఎలా సంస్కరించుకోవచ్చో తెలిపే ఆధ్యాత్మిక సాధన ఫాలూన్ దఫా అని వాలంటీర్ పి. సుబ్రహ్మణ్యం అన్నారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1991 లో లీ హోంగ్ జీ అనే వ్యక్తి చైనా లో ప్రారంభించారని, ఏడు ఏళ్లలో చైనా లో ఈ సాధన చేసే వారి సంఖ్య పది శాతం కు చేరగా, ఈ సాధన వల్ల అందరి ఆరోగ్యం బాగుపడి, వారి వ్యాపారం దెబ్బ తింటుందన్న కుటిల నీతితో ఫాలూన్ దఫా పై ఆంక్షలు విధించి నిషేధం విధించారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 114 దేశాలలో ఈ సాధనను చేస్తున్నారని,మనుషులకు వచ్చే అనేక ఆరోగ్య సమస్యలకు ఫాలూన్ దఫా పరిష్కారం చూపిస్తుందని ఆయన అన్నారు.జువాన్ ఫాలూన్ అనే పుస్తకం 60 దేశాలలో వారి వారి భాషలలో తర్జుమా చేశారని అన్నారు.మనిషి నైతికతలో మంచి మార్పులు తేవడానికి ఈ సాధన దోహదపడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మరో వాలంటీర్ ప్రేమ్ నివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాకర్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు

**అంబర్‌పేట్ వాకింగ్ గ్రూప్ మిత్రుల నుండి బర్త్ డే విషెస్**



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అంబర్పేట్ సిపిఎల్ గ్రౌండ్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో ప్రభాకర్ పుట్టినరోజును ఆయన స్వగృహంలో స్నేహితులందరూ కలిసి కుటుంబ సభ్యుల సమక్షంలో పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా మిత్రులందరు కలిసి శాలువా కప్పి సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభాకర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు తన పుట్టినరోజు ను మిత్రులతో కుటుంబ సభ్యుల మధ్య జరిపినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మనోహర్ యాదవ్ మల్లేష్ గౌడ్ సురేష్ గౌడ్ వెంకటేశ్వర్లు అశోక్ జగదీష్ అంజయ్య గౌడ్ గడ్డమీది సత్యనారాయణ తదితరులు మిత్రులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే నిధులు మంజూరు

## • పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి • కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :డివైడర్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేపట్టాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. సాగర్ రింగ్ రోడ్ నుంచి బొబ్బిలి దామోదర్ రెడ్డి గార్డెన్ సర్కిల్, సాగర్ రింగ్ రోడ్డు నుంచి టీకేఆర్ కాలేజ్ కమాన్ వరకు నిర్మిస్తున్న డివైడర్ నిర్మాణ పనులను కార్పొరేటర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోటి 80 లక్షలతో డివైడర్ నిర్మాణ పనులను చేపడుతు న్నట్లు తెలిపారు. వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా , ట్రాఫిక్ సమస్య రాకుండా పనులు చేపట్టాలన్నారు .సాగర్ రింగ్ రోడ్డు పై ఓవర్ కింద కోటి 80 లక్షలతో వివిధ క్రీడలకు సంబంధించిన పనులు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. సాగర్ రింగ్ రోడ్డు జంక్షన్ లలో కోటి 80 లక్షలతో షటిల్ కోర్ట్ ఓపెన్ జిమ్ నెట్ క్రికెట్ వాలీబాల్ ఆడుటకు మరియు ఉద్యానవనం నిర్మాణ పనులు చేపట్టేందుకు నిధులు మంజూరైనట్లు కార్పొరేటర్ సుజాత నాయక్ తెలిపారు అట్టి అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ మల్లికార్జున గౌడ్ ,వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, బిక్కు నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఆల్వాల్ సర్కిల్‌లోని పలు కాలనీలలో

# పగలే వెలుగుతున్న లైట్‌లు

### పట్టించుకోని అధికారులు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ లో పలు కాలనీ లలో 15 రోజులుగా పగలుకూడా లైట్లు వెలుగుతున్న పట్టించుకోవడం లేదని బంధం ఏరియా లోని రైల్ నగర్ కాలనీ కీ చెందిన అశోక్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ విషయం లో ఆల్వాల్ జి. హెచ్. ఎమ్. సి., ఆప్ లో పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు.కాలనీ కూడళ్ళలో ఏర్పాటు చేసిన ఈ మాక్స్ లైట్లకు సంబంధించి టైమర్లు సరిగా పని చేయడం లేదని రీప్లేసెమెంట్ బ్యాఎందాన్ని సమోరాధించిగా ఎలాంటి స్పందన లేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు పత్రికా ముఖంగా కోరారు.

# క్రిస్టియన్ రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ

## మంత్రిని ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన జేపీసీ చైర్మన్ జిలకర రవికుమార్

హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర సదస్సు పోస్టర్ ను క్రిస్టియన్ జేఏసీ నేతలతో కలిసి సచివాలయంలో ఆవిష్కరించారు. బుధవారం తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జిలకర రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.... అన్ని మతాలకు కాంగ్రెస్ పార్టీ సహకార అందిస్తుందని అన్నారు. పరమత సహనం చూపుతూ ప్రజలందరికీ ప్రజాపాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నారని చెప్పారు. ఈనెల 29న బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మధ్యాహ్నం 2 గంటలకు జరిగే క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర సదస్సుకు క్రిస్టియన్ సోదరీ, సోదరులు తరలిరావాలని కోరారు. తనను కూడా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీలకర్ర రవికుమార్ ఆహ్వానించడం సంతోషదాయకమని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేపీసీ నేతలు డాక్టర్ బి విద్యా కుమార్, బొట్టు మంచి సుధాకర్, సోమయ్య, గోలి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### సికింద్రాబాద్ సంఘంలో

# శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ విశ్వకర్మ సంఘ భవనంలో విశ్వశాంతి కొరకై శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం అంగరంగ వైభవంగా కమిటీ సభ్యులు నిర్వహించారు సుమారు 1000 మంది భక్తులు ఈ యొక్క పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది లడ్డు భోజనం తీర ప్రసాదాలతో భక్తుల స్వామి వారి ఆశీస్సులు పొందినారు లడ్డు వేలం పాటలో ఐల సంతోష్ చారి 36 వేలకు పాట పాడి దక్కించుకోవడం జరిగినది . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హై కోర్ట్ అడ్వకేట్ పొలాస గిరి కృష్ణ, బుద్ధారం సుధాకర్ చారి, రాష్ట్ర నాయకులు లాలకోట వెంకటాచారి, వేములవాడ మదన్ మోహన్, దుబ్బాక కృష్ణరావు, మిగతా రాష్ట్ర నాయకులు పాల్గొనడం జరిగింది. కార్యక్రమ నిర్వహణలో అధ్యక్షుడు గోపాలపురం ప్రకాష్ ప్రధాన కార్యదర్శి గిరిమావురం భాస్కరా చారి కోశాధికారి బోనాల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు చక్రపాణి భవన శాఖ చైర్మన్ కార్వాన్ వీరాంజనేయులు, వీరాచారి, సల్లూరు లక్ష్మీనారాయణ, శివకుమార్, సంపత్ రాజ్, జగదీష్ మిగతా కార్యవర్గ సభ్యులు పాలు పంచుకోవడం

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత కల్పించండి

## • ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి • ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే



కాప్రా,మేజర్ న్యూస్..జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందుకు తగిన కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు,ఆరోగ్య భద్రత వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. త్వరలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహాత్ ఆలీ పాల్గొన్నారు.

# ఘనంగా సూర్య ప్రధాన కార్యాలయ గణనాథుని నిమజ్జనం



హైదరాబాద్, మేజర్‌న్యూస్:

సూర్య ప్రధాన కార్యాలయంలో గణపతి నవరాత్రుృత్సవాల్లో భాగంగా 9 రోజులు ఘనంగా పూజలందుకున్న గణనాథుడు. అనంతరం 9వ రోజు గణపతి మండపంలో అన్న సమారాధన ఘనంగా నిర్వహించారు. అన్న సమారాధనలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. నవరాత్రులు ముగిసిన అనంతరం గణనాథుని నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ నవరాత్రులు గణనాథునికి ఇష్టమైన లడ్డు ప్రసాదం గణనాథునితో పాటు 9 రోజులు విశేష పూజలందుకొని ఎంతో ప్రాముఖ్యతను పొందిన లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈ లడ్డు వేలం పాటలో పర్వతనగర్‌కు చెందిన అల్లాపూర్ డివిజన్ బిసి సెల్ అధ్యక్షుడు నాయిని విష్ణు, వినోదిని (సూర్య కార్యాలయ సిబ్బంది) దంపతులు ఈ లడ్డును వేలం పాటలో రూ. 6,001 లకు ద క్కించుకున్నారు. గత సంవత్సరం వేలం పాటలో ఈ లడ్డును దక్కించుకున్న వీరే ఈ సంతవ్సరం కూడా దక్కించుకోవడం విశేషం. వేలం పాటలో దక్కించుకున్న లడ్డును నిర్వాహకులు దంపతులకు అందించగా బ్రాహ్మణులు వేద మంత్రాలతో ఆశీర్వదించి, స్వామివారి కృపా కటాక్షాలు ఉంటాయని, అష్టైశ్వర్యాలు సిద్ధించి స్వామివారి కృపకు పాత్రులవుతారని దంపతులను దీవించారు. అనంతరం గణనాథుడు నిమజ్జనానికి తరలి వెళ్లారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో సూర్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః శ్రీఓంకార్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడి మండపంవద్దగల లడ్డుకు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో లడ్డుకు లక్ష ఐదు వేల రూపాయలకు చాపలగల్లికి చెందిన వ్యాపారవేత్త ఆకాశ్ ఠాకూర్,త్రిశిన్ సింగ్ లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత కె. వెంకటేష్ ప్రత్యేకంగా వినాయకుడి లడ్డును వేలం పాటలో లడ్డును కైవసం చేసుకున్న వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి చైర్మన్ కె. సంజీవ,అధ్యక్షులు పంకజ్ షిండే తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం సజావుగా జరిగింది : నగర కొత్వాల్ సి వి ఆనంద్

## హుస్సేన్ సాగర్‌లో లక్షకు పైగా వినాయకులు విమజ్జనం



సిటీ క్రైం. హైదరాబాద్/మేజర్ న్యూస్ :ఎప్పుడూ లేనట్టుగా గణేష్ల నిమజ్జనం త్వరగా పూర్తి చేయడం లో ప్రజా ప్రతినిధులు, ప్రజలు, పోలీసులు తమ వంతు శ్రమను అందించారని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్. సి వి ఆనంద్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. గత ఏడాది తో పోలిస్తే మూడు గంటల ముందే నిమర్జన ప్రక్రియ పూర్తి అయిందని,ఉదయం10బీ30 కి అన్ని ట్రాఫిక్ జంక్షన్ లు సజావుగా నడవడానికి ఒక ప్రణాళిక ప్రకారం తమ సిబ్బంది శ్రమించి పౌరులకు ఇబ్బంది కలుగకుండా రహదారులను నియాౖత్రంచమని సి.పి వెల్లడించారు. నెక్లస్ రోడ్, ఐమాక్ గ్రౌండ్లల్లో వినాయక విగ్రహాల వాహనాలనకు పార్కింగ్ ఏర్పాటు చేసి సాధారణ ప్రజలకు రూట్ క్లియర్ చేసామని గుర్తు చేశారు.ఖైరతాబాద్ గణేష్ నిమర్జనం అనుకున్న సమయాని కంటే ముందే నిమజ్జనం పూర్తి అయిందని సీపీ ఆనందాన్ని వ్యక్తం చేశారు. నిమర్జన కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది కి నగర పోలీసుల తరుపున అభినందనలు తెలుపుతున్నామని సీపీ. ఆనంద్ అన్నారు. రాత్రి 10:30 కి పాత బస్తి లోని వినాయక విగ్రహాల నిమర్జనం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకున్నామని, అలాగే పూర్తి చేశామన్నారు.హుస్సేన్ సాగర్ లో దాదాపు 15 వేల విగ్రహాల నిమర్జనలు పూర్తి అయ్యాయని, కొన్ని వాహనాల సాంకేతిక లోపాలు కారణంగా నిమజ్జనం ఆలస్యం అయ్యిందని, తాము అనుకున్న సమయం కన్నా ముందే ఉదయం 7 గంటలకే నిమర్జన ప్రక్రియ పూర్తి అయేదని సీపీ తెలిపారు. మొత్తం 11 రోజుల్లో ఒక్క హుస్సేన్ సాగర్ లోనే లక్ష విగ్రహాలు నిమర్జనం అయ్యాయని వెల్లడించారు.

# పాస్ బుక్‌లు జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి : గ్రీన్ ఫీల్డ్ ప్లాట్ల యజమానులు



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తుల పేరిట పాస్ బుక్ లు జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రీన్ ఫీల్డ్ ప్లాట్ల యజమానులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి , జి వి వి ఎస్ మూర్తి, నాగేశ్వరరావు లు మాట్లాడుతూ మల్కాజ్ గిరి జిల్లా ఆల్వాల్ మండలం కానాజిగూడ గ్రామం లలోని 62. 16ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన గ్రీన్ ఫీల్డ్స్ వెంచర్ లో తాము ప్లాట్లు కొనుగోలు చేశామని తెలిపారు, సదరు భూమిపై వివాదాలు నెలకొనడంతో కొంతమంది కోర్టు కు వెళ్లి ఓ ఆర్ సి తెచ్చుకున్నారని చెప్పారు. జాయింట్ కలెక్టర్ రద్దు చేయగా దాని సవాల్ చేస్తూ న్యాయస్థానాలను ఆశ్రయించారని చెప్పారు. చివరకు సుప్రీంకోర్టు సైతం జాయింట్ కలెక్టర్ రద్దు ను సమర్థించిందని అన్నారు. అప్పటి నుండి స్టేటస్ కో లో ఉన్న భూమిని తమకు రెగ్యులరైజ్ కోసం నమోదు చేసుకోగా 2023 లో 385 సర్వే నెంబర్ లో ఐదు ఎకరాల భూమికి అధికారులు పాస్ బుక్ ఇచ్చారని తెలిపారు. ఇక అప్పటి నుండి తమకు వేధింపులు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమంగా పాస్ బుక్ లు జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

# పటాన్‌చెరు మండలంలో రాబోయే ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ద్వితీయశ్రేణి నేత్ర సంరక్షణా కేంద్రానికి మద్దతునిస్తున్న అరబిందో ఫార్మా ఫౌండేషన్

హైదరాబాద్, మేజర్ న్యూస్ : తెలంగాణా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలంలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) పెట్టబోయే ద్వితీయశ్రేణి స్థాయి నేత్ర సంరక్షణా కేంద్రంలోని ఔట్ పేషంట్ సౌకర్యానికి అరబిందో ఫార్మా లిమిటెడ్ దాతృత్వ విభాగమయిన అరబిందో ఫార్మా ఫౌండేషన్ మద్దతును ప్రకటించింది.

అరబిందో ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ శ్రీ ఎం మదన్ మోహన్ రెడ్డి ఎల్విపిఇఐ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్ మరియు ఎల్విపిఇఐ స్థాపనాధ్యక్షులు డా గుళ్ళపల్లి ఎన్ రావుకు అరబిందో ఫౌండేషన్ సిఎస్ఆర్ అధిపతి శ్రీ సదానంద రెడ్డి మరియు ఎల్విపిఇఐ నెట్వర్క్ అసోసియేట్ డైరెక్టర్ %–% న్యూ ప్రాజెక్ట్స్ శ్రీ రాజశేఖర్ సమక్షంలో చెక్కును అందజేసారు.

"అంధత్వం మరియు దృష్టి హానిని నివారించడంలో విస్తృత మరియు అధికతర ప్రభావంకోసం అరబిందో ఫార్మా ఫౌండేషన్ %డ% ఎల్విపిఇఐ తమ భాగస్వామ్యాన్ని విస్తరించడంపట్ల నేను సంతోషిస్తున్నాను," అన్నారు శ్రీ కె నిత్యానంద రెడ్డి, ఉపాధ్యక్షులు %డ% మేనేజింగ్ డైరెక్టర్, అరబిందో ఫార్మా లిమిటెడ్ మరియు డైరెక్టర్, అరబిందో ఫార్మా ఫౌండేషన్.

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలంలోని రుద్రారం గ్రామంలో ఒక ఎకరం ప్రాంగణంలో పెట్టబోయే నూతన 20,000 చదరపు అడుగుల ద్వితీయ శ్రేణి నేత్ర సంరక్షణా కేంద్రంలో ఔట్ పేషంట్ సౌకర్యం ఒక భాగంగా ఉంటుంది. ఇది 300ం బలమైన ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భాగంగా ఉంటుంది. ఆధునిక పరికరాలు మరియు సుశిక్షితులైన ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా సిబ్బంది కలిగిన ఈ కేంద్రం శ్రేష్టతను ధర్మబద్ధతతో సమన్వయపరుస్తూ ఈ ప్రాంతంలో నివారించగల



అంధత్వాన్ని నిర్మూలించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ఈ ప్రాంతానికి ఎల్విపిఇఐ %–% నాణ్యత గల సరసమైన సంరక్షణను తీసుకువస్తుంది.

ఎల్విపిఇఐ స్థాపనాధ్యక్షులు డా గుళ్ళపల్లి ఎన్ రావు తన ప్రశంసను వ్యక్తం చేస్తూ, "నివారించగల అంధత్వాన్ని నిర్మూలించడంలో శ్రేష్టతను ధర్మబద్ధతతో సమన్వయపరచడానికి మేము చేస్తున్న కృషిలో ఎల్విపిఇఐతో భాగస్వాములవడానికి వారు చూపిన ఉదారత మరియు ఆసక్తికి శ్రీ నిత్యానంద రెడ్డికి నేను ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను," అన్నారు

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ: 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. ఇది 3 కోట్ల 68 లక్షలకు పైగా ప్రజలకు సేవ చేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధం లేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం. ఎల్విపిఇఐ అనేక ప్రపంచ మరియు జాతీయ సంస్థలతో కూడా క్రియాశీలక భాగస్వామ్యంలో పనిచేస్తున్నది. ఎల్విపిఇఐ డాక్టర్లు మరియు శాస్త్రవేత్తలు నేత్ర పరిశోధనలో అత్యాధునికీకరణ దిశలో కృషి చేస్తున్నారు. మరింత సమాచారానికి సంస్థ వెబ్‌సైట్www.lvpei.org ని సందర్శించండి. అరబిందో ఫార్మా: అరబిందో ఫార్మా ఫౌండేషన్ అరబిందో ఫార్మా లిమిటెడ్ దాతృత్వ మరియు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) విభాగం. ఇది తన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం ద్వారా దేశ సామాజిక, ఆర్థిక ప్రగతి కొరకు కృషి చేస్తున్నది. వివిధ ప్రదేశాలలో విస్తరించి ఉన్న తన నిపుణుల బృందాల ద్వారా నేరుగా సామాజిక ప్రాజెక్ట్‌ను నడపడంతో పాటు, ఫౌండేషన్ ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధిని ప్రోత్సహించే ప్రజా విధానాలకు మద్దతు ఇవ్వడానికి సాంఘిక సమూహాలతో సహకరించడం ద్వారా సామాజిక కార్యక్రమాలను కూడా చేపడుతున్నది. అరబిందో ఫార్మా ఫౌండేషన్ సహకారం అందించిన కొన్ని ముఖ్యమైన రంగాలలో విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు మరియు అట్టడుగు వర్గాలు మరియు వికలాంగులకు ప్రయోజనం చేకూర్చే సామాజిక అభ్యున్నతి కార్యక్రమాలు ఉన్నాయి. మరింత తెలుసుకోవడానికి www.aurobindo.com/sustainability/aurobindo-foundation వెబ్ సైట్ చూడండి

# రెవిన్యూ అధికారులు తమ సొసైటి స్థలాన్ని జలమండలికి ఎలా కేటాయిస్తారు

## శ్రీరాధికా కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కమిటీ సభ్యుడు రవికాంత్



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : బంజారాహిల్స్ రోడ్ నెం.10లో జలమండలి నిర్మిస్తున్న ప్రహారీ గోడ యథాతథస్థితి కొనసాగించాలని హైకోర్టు తీర్పునిచ్చిన తర్వాత కూడా రెవెన్యూ అధికారులు తమ సొసైటీ స్థలాన్ని జలమండలికి కేటాయించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు శ్రీరాధికా కో%–%ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కమిటీ సభ్యుడు రవికాంత్ ఆరోపించారు. బుధవారం బంజారాహిల్స్ రోడ్ నెం. 10లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంజారాహిల్స్ రోడ్ నెం. 10లోని తట్టికాన వాటర్ సెక్షన్ పక్కన తాము 1982లో పుక్‌రాజ్, వెంకట్‌రెడ్డి నుంచి 10 ఎకరాల పట్టా స్థలాన్ని కొనుగోలు చేశామని శ్రీ రాధికా హౌసింగ్ సొసైటీ పేరుతో సర్వే నెంబర్ ఓల్డ్ 129/90లో ధృవపత్రాలన్నీ తమవైపే ఉన్నాయని ఆయన అన్నారు. అయితే గత రెండు వారాల నుంచి రెవెన్యూ అధికారులు తమ స్థలంలోకి వచ్చి జలమండలికి స్థలం కేటాయించినట్లు తెలిసిందని ఈ మేరకు జలమండలి ప్రహారీ నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని ఇది కోర్టు ధిక్కరణ కిందికే వస్తుందన్నారు. తక్షణం నిర్మాణాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ స్థలానికి సంబంధించి కబ్జాదారుల ఆగడాలను అరికట్టాలని ఇప్పటికే తాము బంజారాహిల్స్ ఏసీపీకి, బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశామని జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లామని బుధవారం షేక్‌పేట మండల తహసిల్దార్‌కు కూడా తమ సొసైటీకి సంబఃదించిన పత్రాలను అందజేసినట్లు తెలిపారు. వెంటనే ఇక్కడ నిర్మాణాలు ఆపాలని లేకపోతే కోర్టు ధిక్కరణ కిందకు ఈ వ్యవహారం వస్తుందని హెచ్చరించారు. తమ ఆదీనంలో ఉన్న స్థలంలోకి ఇప్పటికే కబ్జాదారులు చొచ్చుకొస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేయడమే కాకుండా న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించామని వెల్లడించారు.

# సెప్టెంబర్ 17న భారత దేశంలో తెలంగాణ ప్రాంతం విలీనమే

## మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్



బాలానగర్ మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ మండల పరిధిలోని శ్రీ శ్రీ నగర్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమర వీరులకు మహిళ సంఘం కార్యదర్శి ఎ. విజయ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం. శంకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ నాయకులు సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తోందనన్నారు. బీజేపీ పార్టీ 1980లో ఏర్పడిందని, సాయుధ పోరాటనికి, బీజేపీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. సాయుధ పోరాటం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిందని, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం జరిగిందన్నారు. ఈ పోరాటం రజాకార్ల అరాచకం, స్థానిక జమీందార్లు ఏసునూరు రామచంద్రా రెడ్డి లాంటి దొరల అరాచకాలకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటం ముమ్మాటికీ చరిత్రలో చెప్పేది సెప్టెంబర్ 17న భారత దేశంలో తెలంగాణ ప్రాంతం విలీనమైన రోజని, బీజేపీ వక్రీకరిస్తూ విమోచమనడం రాజకీయ లబ్ది కోసమే తప్ప మరేమీ లేదన్నారు. తెలంగాణలో రజాకార్ల పాలన అంతమై ప్రజలు స్వేచ్ఛావాయులు పీల్చుకోగలిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.శంకర్, సత్తయ్య, యాదగిరి, శ్రీను, రాము, ఉమా రాణి, కమల్ తదితరులు పాల్గొన్నారు.

# బోధన పరిశోధన నైపుణ్యాలను మెరుగుపరచుకోండి

## గీతం ఆర్థిక శాస్త్ర అధ్యాపకులకు ఇన్ చార్జి వీసీ ప్రొఫెసర్ గౌతమరావు సూచన





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: .గీతమ్ లో ఆర్థిక శాస్త్రం బోధిస్తున్న అధ్యాపకులు తమ బోధన ,పరిశోధన నైపుణ్యాలను మరింత మెరుగు పరచుకుని సమీప భవిష్యత్తులో మంచి ఫలితాల ను సాధించాలని గీతం ఉప కులపతి (ఇన్ఛార్జ్) ప్రొఫెసర్ వై.గౌతమరావు సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్స్ స్ ఆధ్వర్యంలో 'బోధనా శాస్త్రం, పరిశోధనా నైపుణ్యాలను పెంచడం, ఎకనామెట్రిక్ విశ్లేషణలో ఆర్ యొక్క ఉపయోగం' అనే అంశంపై ఈనెల 18 నుండి 20వ తేదీ వరకు నిర్వహించనున్న అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్డీపీ)ను బుధవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఎకనామెట్రిక్ విశ్లేషణలో ఆర్ యొక్క ఉపయోగం పై దృష్టి సారించి బోధన, పరిశోధనలో అధ్యాపకుల నైపుణ్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు. గీతం మూడు ప్రాంగణాలలోని ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు కలిసి పనిచేయాల్సిన అశ్యకతను ఈ సందర్భంగా వీసీ నొక్కి చెప్పారు. ఈ మూడు రోజుల ముఖాముఖి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని అధ్యాపకులను ఆయన ప్రోత్సహించారు. ఈ అధ్యాపక వికాస కార్యక్రమ ప్రభావం, అంతిమంగా అధ్యాపకుల బోధన, పరిశోధనా కార్యకలాపాలలో ఎంత మేరకు జ్ఞానాన్ని పొందుతారనే దానిపై ఆధారపడి ఉంటుందని ప్రొఫెసర్ గౌతమరావు అన్నారు. ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు సూచించారు. మూడు గీతం ప్రాంగణాలలో సాంఘిక శాస్త్ర సమస్యలను పరిష్కరించడానికి సంయుక్త సహకార ప్రయత్నాల అవసరాన్ని జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.సన్నీ జోష్, ప్రముఖంగా ప్రస్తావించారు. విద్యా ధోరణి లకు అనుగుణంగా నైపుణ్యాలను పెంచుకోవడం పై దృష్టి పెట్టాలని ఆయన అధ్యాపకులను కోరారు. రానున్న రెండు మూడేళ్ల లో అత్యుత్తను పరిశోధనా పత్రాలను ప్రచురించడంతో పాటు పరిశోధన కోసం పెద్ద మొత్తంలో నిధులను పొందే లక్ష్యంతో పరిశోధనా ఎజెండాను అభివృద్ధి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మూడు రోజుల ఎఫ్ డీ పీకి బిట్స్ హైదరాబాద్ లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏ. భీమేశ్వర్ రెడ్డి ప్రధాన వక్తగా వ్యవహరించనున్నారు. ఎకనామెట్రిక్స్ లో ఆర్ యొక్క వినియోగం ద్వారా ఈ ఎఫ్ డీ లో పాల్గొనేవారికి మార్గనిర్దేశనం చేయనున్నారు.ఈ కార్యక్రమాన్ని జీఎస్ఎహెచ్ఎస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నెల్సన్ మండేలా షణ్ముగం సమన్వయం చేశారు. శుక్రవారం వరకు ఈ కార్యక్రమం కొనసాగనున్నది.

# జేఎన్టీయూ యూనివర్సిటీ ఉద్యోగి పరాంకుశం నారాయణరావు ఆకస్మిక మృతి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :జేఎన్టీయూ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పరాంకుశం నారాయణరావు మంగళవారం తెల్లవారుజామున నగరంలోని అశోక్ నగర్ లోని తన ఇంటిలో గుండెపోటుతో మృతి చెందారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామంలో 1965 జన్మించిన నారాయణరావు ఉద్యోగరీత్యా హైదరాబాద్ లో స్థిరపడ్డాడు. బీఏ, బీఈడి తెలుగు పండిట్ ను పూర్తిచేసిన నారాయణరావు పలు పాఠశాలలో తెలుగు టీచర్ గా పని చేశారు. 1990 నుండి 2006 వరకు అశోక్ నగర్ లోని ఫాదర్ స్కూల్లో తెలుగు పండిట్ గా పనిచేశారు. 2006 నుండి 2009 ఎల్లంకి కాలేజ్ లో పనిచేశారు. తాను ఎక్కడ ఉద్యోగం నిర్వర్తించినా పాఠశాలలోని పిల్లలతో పాటు పలువురి మన్ననలను పొందటం ఆయన ప్రత్యేకత. నారాయణరావు తెలిసిన వారితో పాటు బంధువులలో పలువురికి సహాయపడే మనస్తత్వం గలవాడిగా పేరుపొందారు. నారాయణరావు ఆల్ ఇండియా రేడియోలో ఎన్నో కథనాలు, కవితలతో శ్రోతలను ఆకట్టుకున్నారు. పరాంకుశం నారాయణ రావు జేఎన్టీయూ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ లో జూనియర్ అసిస్టెంట్ గా 15 సంవత్సరాల నుండి విధులను నిర్వర్తిస్తున్నారు. అనతి కాలంలోనే నారాయణరావు యూనివర్సిటీలో పలువురి ప్రశంసలను పొందారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే నారాయణరావు మరణ వార్త విని జేఎన్టీయూ సిబ్బంది దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మరణ వార్తను పలువురు జీవించుకోలేకపోతున్నారు. అటూ తన స్వగ్రామైన జక్కేపల్లి గ్రామంలోనూ.. యూనివర్సిటీలో విషాదఛాయలు అలుముకున్నాయి. అధ్యాపకులు, విద్యార్థులు నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.నారాయణరావు దహన సంస్కరణ కార్యక్రమాలు శేరిలింగంపల్లి నియోజకవర్గం పాపి రెడ్డి కాలనీలో జరుగుతాయని, గురువారం ఉదయం 9 గంటల నుండి అశోక్ నగర్ లోని తన నివాసం నుంచి ప్రారంభం అవుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

# భక్తకోటి గణనాథుడికి భక్తిప్రపత్తులతో వీడ్కోలు..

## గంగమ్మ ఒడిలోకి చేరుకున్న గణనాథుడు

జీడిమెట్ల మేజర్ న్యూస్ : భక్తుల కొంగుబంగారమై తొమ్మిది రోజుల పాటు, నీరాజనాలందుకున్న పార్వతి తనయుడిని స్తుతిస్తూ గణపతిబప్పా మోరియా.. అంటూ భక్తకోటి గణనాథుడికి భక్తిప్రపత్తులతో వీడ్కోలు పలుకుతూ గంగమ్మ ఒడిలోకి సాగనంపారు. బుధవారం 130 డివిజన్ సుభాష్ నగర్ గణేష్ గ్రౌండ్ లోని వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నిమర్జనం మహోత్సవ కార్యక్రమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ద్వారంపూడి నాగిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లడ్డు వేలంపాటలో నిర్వహించగా రూ. 1.58. 000 తేజరెడ్డి శోభ రెడ్డి కుమార్తె లికితరెడ్డి లడ్డున కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గర్ధస్ రాజశేఖర్ రావు, చంద్రశేఖర్ రావు, బుల్లెట్ శ్రీను, బెల్ట్ శ్రీను, బోనాల రాజు, శ్రీనివాస్ రాజు, రమణ, శివాజీ.మధు,



వెంకీ.షరీఫ్, నరేందర్, సురేష్, ఆనంద్, కార్తీక్, వేంక టేష్, కృష్ణ, సురేష్ గుప్తా, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



ఆల్వాల్ సర్కిల్,, వెంకటాపురం డివిజన్ లోని పలు కాలనీ లలో మల్కాజ్ గిరి నియోజకవర్గ శాసనసభ్యులు మర్రి శశిధర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ సభితా అనిల్ కిషోర్ తో కల్సి సోమవారం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఆయా కాలనీల వినాయక మంటపాల నిర్వాహకులాటి పాటు బి. ఆర్. ఎస్. నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ రామ్ గణేష్ యూత్ గణనాథుడికి సంజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసాహెబ్‌నగర్‌లోని శ్రీ రామ్ గణేష్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సంజయ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించారు. శ్రీ రామ్ గణేష్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ తెలిపారు. ఉత్సవ నిర్వాహకులు ముద్దగౌని జగన్‌గౌడ్ సంజయ్‌కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

# గణనాథుడి ఆశీస్సులతో పజలంతా సుఖ శాంతులతో ఉండాలి

## స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో నిర్వహించిన గణనాథుడి నవరాత్రి ఉత్సవాలలో స్ఫూర్తి సేవా సమితి అద్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారరు. ఆలయంలో ప్రతి సంవత్సరం స్వామి వారి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ తెలిపారు. స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ బి. అశోక్‌కుమార్‌గౌడ్, వైస్ చైర్మన్ కంచి కృష్ణ మోహన్, ప్రవీణ్‌చౌదరి, శంకర్, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శాతవాహననగర్ కాలనీలో వి4యు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్, సత్యసాగర్ కాలనీ అధ్యక్షులు వి ఆర్ కుమార్‌లు సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో విక్రమ్, మనీష్, రాహుల్, మనోహర్, రామక్రిష్ణ, సిహెచ్ చైతన్య, నాగరాజ్, శివ, అభి, రఫత్‌లతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 30న పార్క్ హయత్ హెూటల్‌లో బెతెల్ వస్త్ర ప్రదర్శన



సోమాజిగూడ /మేజర్ న్యూస్: బుధవారం హైదరాబాద్లోని బంజారాహిల్స్లో నీ మార్క్స్ మీడియా సెంటర్లో బెతెల్ ఎగ్జిబిషన్ తేది నీ వెల్లడించారు. గ్రాండ్ కర్టెన్ రైజర్ తేదీ ప్రకటన కార్యక్రమంలో నటి స్రవంతి చోకరోవ్, నటి వేద్విక ఎగ్జిబిషన్ కి సంభదించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు వెల్లడించారు. బెతెల్ ఎగ్జిబిషన్స్-బెతేల్ ఎగ్జిబిషన్ ఈవెంట్ అనేది ఒక ప్రత్యేకమైన వన్డే ఎగ్జిబిషన్ అని, ఒక ఫ్యాషన్ డిజైనర్ షోకేస్, ఇది 30 సెప్టెంబర్ న హైదరాబాద్లో హోటల్ పార్క్ హయత్ బంజారాహిల్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

## నీటి వనరుల పునరుద్ధరణ పరిరక్షణకై ప్రభుత్వ శాఖలు పనిచేయాలి-నోడల అధికారి సుశీల్‌కుమార్ సింగ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నీటి వనరుల పునరుద్ధరణ పరిరక్షణకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల్లోని అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జలశక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి సుశీల్‌కుమార్ సింగ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జలశక్తి అభియాన్ క్యాచ్ ది రెయిన్-2024 నారి శక్తి సే జలశక్తి... అనే ఇతివృత్తంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సంరక్షణ,నిర్వహణలో మహిళలు కీలక భూమికను నిర్వహించాలన, నీటి సంరక్షణ,ప్రాముఖ్యత,భూగర్భ జలాలు,నాణ్యమైన నీటి సరఫరా,స్వచ్ఛమైన నీటి వనరుల ప్రాముఖ్యత ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ప్రసంగిస్తూ హైదరాబాద్ జిల్లాను జల శక్తి అభియాన్‌లో భాగంగా నీటి సంరక్షణద్వారా హైదరాబాద్ జిల్లాను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుటకు కృషి చేస్తానన్నారు. జిల్లా సరస్సుల భూమిఅని,జిల్లాలో వేయికిపైగా సరస్సులు ఉన్నాయని, జిల్లాలో 691 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమంద్వారా పాఠశాలల్లో సివిల్ వర్క్స్ రెయిన్ హార్వెస్టింగ్ నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. 200 మీటర్ల ఎక్కువ ప్లాట్లు కలిగిన నివాసితులు నీటి కనెక్షన్లను మంజూరుచేసే ముందు హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్.ఎస్.బి.,జి.డబ్ల్యు. అనుమతితో నీటి హార్వెస్టింగ్ నిర్మానాలు కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో జలశక్తి అభియాన్ జిల్లా నోడల్ అధికారి కె. జగన్నాథ్‌రావు,డి.ఈ.ఓ. ఆర్. రోహిణి,డా. ఎం. సుధీర్‌కుమార్,పి. సంధ్యారాణి,జి.హెచ్.ఎం.సి. ఈ.ఈ. ఏ. నారాయణ, హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్.ఎస్.బి. సిజిఎం. ఎస్. పద్మజ,సర్కిల్ మేనేజర్ జి. జ్యోత్స్న, ప్రియదర్శిని,ఎన్జీవో కల్పనా,రమేష్,బి. పుష్పలత,మాధవ్ పాల్గొన్నారు.

## టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం కార్యాలయం వద్ద ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః1948,సెప్టెంబరు,17న రాచరిక పాలననుంచి విముక్తి పొంది,ప్రజాస్వామ్య పాలన దశకు పరివర్తన చెందిన రోజుగా, సువిశాల భారతావనిలో తెలంగాణ అంతర్భాగమైన రోజుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం నాంపల్లిలోగల టి.ఎన్.జి.యూనియన్ కేంద్ర సంఘం కార్యాలయం ప్రాంగణంవద్ద ప్రజా పాలన దినోత్స వేడుకలను కేంద్ర సంఘం ఆధ్వర్యంలో సంఘం ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్) పాల్గొని జాతీయ జెండాను ఏగురవేసి,గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలోనేకాదు తెలంగాణ రాష్ట్ర సుపరిపాలనలోను టి.ఎన్.జి.ఓస్.యూనిస్ ముందంజలో ఉండి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తమవంతు కర్తవ్యంగా నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో



కేంద్ర సంఘం నేతలు శ్రీనివాస్‌గౌడ్, కొండల్‌రెడ్డి,శైలజ,శంకర్,నగర అధ్యక్షులు కె.శ్రీకాంత్,పి.హరికృష్ణ,వరలక్ష్మి,దాస్,రాజు,అవినాష్,జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్,బాల్‌రాజ్,కురాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ బిఎన్ రెడ్డినగర్ కాలనీలో విఆర్ బి యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక పూజలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనిరెడ్డి లు అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహాకుడు కర్చెల్ల రాజు మాట్లాడుతూ గత మూపై అయిదు సంవత్సరాలుగా యూత్ అధ్వర్యంలో వినాయకున్ని ఏర్పాటు చేస్తూన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు జౌండ్ల ప్రభాకర్ రెడ్డి, నేమూరి మహేష్ గౌడ్,నేమలి అనిల్, యూత్ సభ్యులు తిలకన్,సిద్దు,నంగప్ప,శ్రీనివాస్,హన్మంత్,నంగమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆల్వాల్ : భాగ్యనగర ఉత్సవ కమిటీ ఇంచార్జ్ లక్ష్మణ్ ఆల్వాల్ శాఖ వారు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం రాత్ర భరత్ నగర్ పెట్రోల్ బ్యాంకు వద్ద ఉన్న గణేష్ నిమజ్జన సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను నిర్వాహకులు ఘనంగా సత్కరించి,మెమెంటో ను, అందజేశారు.ఈ కార్యక్రమానికి బీజేపీ సమన్వయ కర్తలు, కార్యక్రమ్ నిర్వాహకులు చింతల మాణిక్యరెడ్డి మేడ్చల్ మల్కాజ్ గిరి బీజేపీ కార్యదర్శి ఇతర సభ్యులు మల్లికార్జున్ గౌడ్, వినయ్, శంకర్, అజయ్ రెడ్డి, కరుణ శ్రీ, మహిపాల్ ఉదయ్ కుమార్, గోపి, శ్రీనివాస్, అనిల్ కుమార్రెడ్డి,, రామ్ మోహన్, కాలనీ ముఖ్య సభ్యులు రాజి రెడ్డి, సుజాత, అనిల్, సరళ తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జ గణపయ్యకు ఘనంగా వీడ్కోలు

మాడ్గుల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18):మాడ్గుల మండల కేంద్రంలో కాటమయ్యగడ్డ గణేష్ ఉత్సవకమిటి ఆధ్వర్యంలో బుధవారం నిమర్జనోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్సవమండపంలో స్వామివారిని భక్తులు, స్థానిక నాయకులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన లడ్డూ వేలంలో గణనాధుడి పెద్ద లడ్డూను కాటమయ్య గడ్డకు చెందిన జెల్ల వెంకటయ్యగౌడ్ 27వేల రూపాయలకు సొంతం చేసుకోగా స్వామివారి చిన్నలడ్డూను గాదెల తిరుపతయ్య 26వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా గణనాధుడి కళశాన్ని 17వేల రూపాయలకు ఎమ్మె శేఖర్ దక్కించుకోగా షాలువాను 2500 రూపాయలకు ఎమ్మె వెంకటయ్య దక్కించుకున్నారు. అనంతరం భక్తుల కోలాహలం, గ్రామస్థుల పూజల మధ్య బొజ్జ గణపయ్యను నిమర్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటి సభ్యులు ఎమ్మె శ్రీశైలం, జెల్ల మహేష్‌గౌడ్, ఎమ్మె శేఖర్ కంచర్ల గిరి, కొత్తపెల్లి ముత్యం, ఎమ్మె బీరప్ప, జెల్ల యాదయ్య, తిరుపతయ్య, కొత్తపెల్లి మహేష్, కాస మహేష్, కాట్ల రాజు, కొత్తపల్లి శ్రీకాంత్, ఎమ్మె శివలింగం, కాట్ల గణేష్, జెల్ల వంశీ, ఎమ్మె శివ, అంబల్ల రవి, ఎమ్మె చింటూ, బంగారి శంకర్, ఎమ్మె వెంకటయ్య, , ముద్దం వెంకటయ్య, ఈరమల్ల శ్రీరాములుత్రదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో లడ్డును దక్కించుకున్న అంకం శ్రీనివాస్

గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హిమగిరినగర్ కాలనీలో జై మాతాజీ యూత్ శనివారం నెలకొల్పిన వినాయక మండపంలో లడ్డు ప్రసాదాన్ని వేలంపాటలో కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు, పద్మశాలి సంఘం అధ్యక్షులు అంకం శ్రీనివాస్ రూ.90 వేలకు దక్కిం చుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అంకం అమర్, సాయి, అంకం మనీదీప్‌లు కైవసం చేసుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు అమృత సాగర్‌కు నామినేట్ పదవి దక్కేనా?

**- ఎమ్మెల్యే రంగారెడ్డికి అత్యంత సన్నిహితురాలు -కాంగ్రెస్ పార్టీలో మహిళలలో చురుకైన వ్యక్తి**

యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 18): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు అమృత సాగర్ కు నామినేట్ పదవి అధిష్టానం గుర్తించి ఇవ్వాలని యాచారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరుతున్నారు. సుమారు 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఏ పదవి బాధ్యతలు ఆశించకుండా పనిచేసిన నాయకురాలు ఆమె. గత ఎన్నికలలో చింతపట్ల గ్రామ ఎంపీటీసీగా, యాచారం జెడ్పిటిసిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయారు. అధిష్టానం ఆమెకు పార్టీ కార్యక్రమాలు ఏ పని చెప్పిన తూచా తప్పకుండా పనిచేసింది. రాష్ట్ర నాయకత్వంలో మహిళా అధ్యక్షురాలుగా, రంగారెడ్డి జిల్లాలో మహిళల పట్ల అనుభవం ఉన్న నాయకురాలు. క్షేత్రస్థాయి నుండి రాష్ట్ర నాయకురాలుగా రాజకీయాలలో ఎన్ని వడిదొడ్కులు వచ్చిన ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసింది.

## హైదరాబాద్ లో అంతర్జాతీయ ఇన్నోవేటివ్ స్పైన్ సర్జరీ టెక్నాలజీ వార్షిక సదస్సు

హైదరాబాద్, మేజర్ న్యూస్: 7వ న్యూరో-స్పైన్ సర్జన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వార్షిక సమావేశం, 450కుపైగా స్పైన్ సర్జరీ నిపుణులను ఒకచోట చేర్చి ఈ రంగంలో అన్వేషితమైన అభివృాఎద్ధులను పరిశీలించనుంది. ఈ సమావేశం హైదరాబాద్లో జరుగనుండగా, కిమ్స్ ఆసుపత్రి, సికింద్రాబాద్లో ప్రత్యేక వరా ప్ నిర్వహించ బడుతుంది. ఈ సంవత్సరవు థీమ్,స్పైన్ సర్జరీని ఆప్టిమైజ్ చేయడం,సాంకేతిక పరిజ్ఞానం ఆవిష్కరణల ద్వారా శస్త్రచికిత్సా ఫలితాలను మెరుగుపరచడంపై దృాఎష్టి సారిస్తుంది.

ఈ సమావేశంలో కొరియన్ స్పైనల్ న్యూరోసర్జరీ సొసైటీ, బ్రిటిష్ అసోసియేషన్ ఆఫ్ స్పైన్ సర్జన్స్ మరియు బ్రెజిలియన్ స్పైన్ సొసైటీతో ప్రముఖ భాగస్వామ్యాలు ఉండనున్నాయి. ప్రధాన ముఖ్యాంశాలు : రోబోటిక్-అసిస్టెడ్ నావిగేషన్-గైడెడ్ స్పైన్ సర్జరీలు: ఈ సమావేశం ప్రధాన ఆకర్షణల్లో ఒకటి రోబోటిక్-అసిస్టెడ్ సర్జరీలు నావిగేషన్-గైడెడ్ విధానాలు. ఈ టెక్నాలజీలు రియల్ టైమ్ డేటా ఇంటిగ్రేషన్ను అందిస్తాయి, శస్త్రచికిత్స ప్రణాళికలు ఆపరేషన్ సమయ నావిగేషన్ను మెరుగుపరుస్తాయి. ఈ విధానాలు సర్జన్లకు శస్త్రచికిత్సలో ఖచ్చితత్వాన్ని పెంచడానికి సహాయపడతాయి, ఫలితంగా ప్రమాదాలు తగ్గుతూ, రోగికి ఫలితాలు మెరుగుపడతాయి.ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీ : ఈ సమావేశంలో మరొక ముఖ్యాంశం మినిమల్ ఇన్వాసివ్ టెక్నిక్స్, ముఖ్యంగా ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీ గురించి చర్చ జరుగనుంది. ఇది కెమెరాలు ప్రత్యేక పరికరాలను ఉపయోగించి చిన్న ముక్కల ద్వారా స్పైన్కి చేరుకునే విధానం. ఇది టిష్యూ నష్టం తగ్గించడమే కాకుండా, శస్త్రచికిత్స అనంతర వేగవంతమైన రికవరీని కలిగిస్తుంది. కట్టింగ్-ఎడ్జ్ ఇమేజింగ్ టెక్నాలజీలు: ఇంకొక ముఖ్యమైన అంశం ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానం, ముఖ్యంగా శస్త్రచికిత్స సమయాల్లో డేటా ఇంటిగ్రేషన్. ఇవి శస్త్రచికిత్స సమయంలో స్పైన్ నిర్మాణాలను మెరుగ్గా చూడటానికి శస్త్రచికిత్స విజయశాతం పెంచడానికి సహాయపడతాయి.

ఈ సమావేశాన్ని డాక్టర్ బి. భాస్కర్ రావు, ఎండి, ఛైర్మన్ కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ న్యూరోసర్జరీ రంగంలో పేరుప్రఖ్యాతి గాంచిన ప్రొఫెసర్ పి.ఎస్ రమణి, ప్రొఫెసర్ కె.వి.ఆర్ శాస్త్రి, ప్రొఫెసర్ బటుక్ ప్రారంభించనున్నారు. డాక్టర్ మనస్ పానిగ్రహి, ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్, డాక్టర్ సావిత్ర శాస్త్రి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఈ సమావేశం ప్రాముఖ్యతను రేకెత్తిస్తూ, ఇది చాలా ప్రాధాన్యత గల సమావేశం. ఈ వేదిక సర్జన్లకు తమ అనుభవాలు పంచుకోవడానికి, నైపుణ్యాలను మెరుగుపరచడా నికి న్యూరో-స్పైన్ సర్జరీలో ఆవిష్కరణలను చర్చించడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు.డాక్టర్ బి. భాస్కర్ రావు,చీఫ్ మెంటార్, ఈ సమావేశం మాకు సంతృాఎప్తిని కలిగిస్తోంది. న్యూరో-స్పైన్ కేర్లో ప్రగతిని సాధించడానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సహచరులతో కలసి పని చేయడానికి అనువుగా ఉంటుందని తెలియజేశారు. న్యూరో-స్పైన్ సర్జన్ అసోసియేషన్, న్యూరో-స్పైన్ శస్త్రచికిత్సలో ఉత్తమతను ప్రొఫెషనల్ అభివృాఎద్ధిని ప్రోత్సహిస్తూ రోగ సంరక్షణను మెరుగుపరచడానికి కృాఎషి చేస్తుంది.

## పరిషద్ రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్ రాజాని మర్యాద పూర్వకంగా కలసిన గుండేటి శంకర్



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ ; పద్మశాలి ముద్దు బిడ్డ విశ్వహిందు పరిషద్ రాష్ట్ర కన్వీనర్ (విశ్వ సమాన్వయా ) శ్రీనివాస్ రాజా ని మర్యాద పూర్వకంగా కలసిన గుండేటి శంకర్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉపాధ్యక్షులు, తెలంగాణ బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సౌత్ కన్వనర్, ఓయూ జేఏసీ ఉద్యమ నేత, స్వయం సేవక్ (1985)

## ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్స్‌కు సొంత నిధుల నుండి జీతం... డిప్యూటీ మేయర్

బాలాపూర్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 18): బాలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్వీపర్స్ కు రెండు నెలల జీతం అందజేసిన డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ ప్రాథమిక పాఠశాలలో రెండు నెలలుగా స్లీపర్లకు జీతం లేకపోవడంతో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ స్పందించి తన సొంత నిధుల నుండి 24 వేల రూపాయల చెక్కును లక్ష్మమ్మ, ఝాన్సీలకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఇబ్రనీ శేఖర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్సును రెగ్యులరైజేషన్ చేసి జీతాలు ఇవ్వాలని పేర్కొన్నారు. కార్పొరేషన్ నుండి కూడ స్కూళ్లకు నిధులు కేటాయించడం జరిగిందని కొన్ని కారణాల వలన స్వీపర్సను కేటాయించడంలో ఆలస్యం జరిగిందన్నారు.